# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 23, మే 2024 16 పేజీలు




## కారులో ఊపిరాడక

# చిన్నారి మృతి

ఆలస్యంగా గుర్తించిన తల్లిదండ్రులు



2వ పేజీలో...

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎదురీదుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి

# రాకేష్‌రెడ్డి



### "పల్లా" నిర్ణయంతో అష్ట కష్టాలు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : అన్నా... బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల మీటింగ్ ఉంది "రా" అన్నా...మళ్ళొస్తా అన్న మీటింగ్ పారంభమైంది. రండి పోదాం. వస్తున్న పద... పట్టభద్రులు మీటింగ్‌లకు రావడం లేదన్న... ముందు హాల్‌లో కుర్చీలు నింపండి ఇది బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం తీరు....ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆ పార్టీకి చెందిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జిల్లాలో ఎన్నికల ప్రచారాన్ని తన భుజ స్కందలపై వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరంగల్,నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డికి ఆ పార్టీ ముఖ్యనేతలు ముఖం చాటేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం లోక్‌సభ ఎన్నిక ముగియడంతో పూర్తిస్థాయిలో ఆ పార్టీ నాయకులు దృష్టి సారించలేకపోతున్నారు. మొక్కుబడిగా కార్యక్రమాలు నిర్వహిస్తూ కాలం వెళ్ళదిస్తున్నారు.

మధ్యపేజీలో...

# లోతెరగని

## ఇసుక బావులు

తవ్వేస్తున్నారు...
అమ్మేస్తున్నారు..
ప్రకృతి విరుద్ధమైన తవ్వకాలు..
ప్రజాజీవితాలతో చెలగాటం...
ఇసుక సొసైటీలలో బినామీలదే హవా
లిక్కర్‌ను మించిన ఇసుక మాఫియా

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త,
1,465 కిలోమీటర్ల తీర ప్రాంతం కలిగిన గోదావరి నదిలో వందల సంఖ్యలో ఏర్పడ్డ ఇసుక బావులు అనేక మాఫియా ముఠాలకు ప్రధాన ఆదాయ వనరుగా మారిపోయాయి. ప్రభుత్వాలకు ఇసుక అమ్మకాల ద్వారానే అత్యధిక ఆదాయంతో ఖజాన నింపుకోవాలని వినూత్న

2వ పేజీలో...



# నిఘా నిల్.. నిల్వ బిర్యానీ.. ఫుల్!

రెస్టారెంట్ల ఇష్టారాజ్యం
భోజన ప్రియులను దోపిడీకి గురిచేస్తున్న వైనం
పట్టించుకోని అధికార యంత్రాంగం

ఖమ్మం ప్రభాతవార్త:
ఉరుకుల పరుగుల జీవితంలో ప్రస్తుతం జనం రెస్టారెంట్ల ఫుడ్‌కు అలవాటు పడుతున్నారు. బోజనం వండుకొని తినాలంటే సమయం సరిపోనంతా బిజీగా కొందరు ఉన్నారు. మరికొందరు కుటుంబ సమేతంగా, ఇంకొందరు స్నేహితులతో కలిసి సరాదాగా బిర్యాని రెస్టారెంట్‌కు వెళ్లి బోజనం చేయడం ఒక హ్యాబీగా మారిపోయింది. దీనిని కొందరు

2 లో..




## కాకరేపుతున్న ఎమ్మెల్సీ...

# ఎన్నికలు!

ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకం
మల్లన్నపై కేటీఆర్ ఘాటు విమర్శలు
ముందస్తు వ్యూహంతో బరిలో మల్లన్న
బీఆర్ఎస్ అభ్యర్థికి వర్గాల బెడద...!

మధ్యపేజీలో...

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. సాధారణ ఎన్నికల్లో మాదిరిగా సాగుతున్న ప్రచారం కాకరేపుతోంది. 52మంది అభ్యర్థులు రంగంలో ఉన్న ప్రధాన పోటీ ముగ్గురు మధ్యనే ఉంటుంది. బిఆర్ఎస్ అభ్యర్థులే రెండు సార్లు గెలిచారు.కానీ ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధిస్తారని పరిశీలకులు అంటున్నారు. మల్లన్న బ్లాక్ మెయిలర్, జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తి అంటూ కేటిఆర్ చేసిన ఘాటు విమర్శలు హీట్ పుట్టిస్తున్నాయి. గతంలో గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి పట్టభద్రుల కోసం ఏమి చేయలేదని విమర్శ ఉంది. ప్రస్తుతం ఆ పార్టీ ముఖ్య నేతల్లో అసంతృప్తి ఉందనే ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా అత్యధిక ఓట్లు దాదాపు 1,60,000కు పైగా ఓట్లు ఉన్న వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ నేతల మధ్య విభేదాలు పొడచూపాయి. ఈ పరిస్థితులు మల్లన్నకు కలిసి వచ్చే అవకాశం ఉంది.

# లోతెరగని ఇసుక బావులు

**(మొదటి పేజీ తరువాయి..)**

పోకడలతో జారీ చేస్తున్న జీవోల మాటున టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు, అనుమతులు పొందిన ఇసుక సొసైటీల ద్వారా బినామీలు ప్రకృతి విరుద్ధమైన తవ్వకాలతో ప్రజా జీవితాలతో చెలగాటమాడుతున్నారు. జాతీయ జలవనరుల చట్టాలకు లోబడి కేవలం 3.5 మీటర్ల లోతుకు మించి నదులు, వాగుల్లో ఇసుక మేటలు తొలగించాల్సి ఉండగా కొలతలకు అందని లోతెరగని ఇసుక బావులు గోదావరి తీరంలో వందల సంఖ్యలో దర్శనమివ్వడం ప్రకృతి విధ్వంసానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. తవ్వుకోవడం... అమ్ముకోవడమే... ప్రధాన ధ్యేయంగా ఇసుక కాంట్రాక్టర్లు అనుసరిస్తున్న విధ్వంసకర విధానాల ద్వారా అనేక ప్రకృతి విపత్తులు ఏర్పడే అవకాశం లేకపోలేదని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు. లిక్కర్ మాఫియా తర్వాత ప్రభుత్వాలకు అత్యధిక అదాయం అందించే మరో వనరుగా ఏర్పడిన ఇసుక తవ్వకాలు లిక్కర్‌ను మించిన అతిపెద్ద మాఫియాగా తెలంగాణ రాష్ట్రంలో అవతరించడం ప్రత్యేకంగా చొప్పుకోదగ్గ అంశం. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రం ఏర్పడిన వెంటనే కొత్త జీవో ద్వారా ఇసుక అమ్మకాలకు తెరలేపిన ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీఎస్ఎండీసీ శాఖతో బినామీలకు నేరుగా కాంట్రాక్టు పొందే విధానాన్ని రూపొందించింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో కేవలం 1.83 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం ద్వారా రూ.19.12 కోట్ల రెవెన్యూ అర్జించిన తెలంగాణ ప్రభుత్వం 2023-24 నాటికి రూ.వెయ్యి కోట్ల రెవెన్యూ సంపాదించే దిశగా అడుగులు వేసింది. ప్రభుత్వ ఆదాయం పెరిగిన చందంగానే ఇసుక అమ్మకాల మూలంగా కాంట్రాక్టర్ల ఆదాయం కూడా వేలకోట్ల రూపాయలు దాటిపోయాయి. ఇసుక దోపిడి మీద ఆదారపడి ఏర్పడ్డ అనేక మాఫియా ముఠాలు నేడు ఈ వ్యాపాయం ద్వారా రోజు వారీగా కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ గోదావరి తీరంపై అలజడి సృష్టిస్తున్నారు. వాల్టా చట్టాల ఉల్లంఘనే ధ్యేయంగా నదీ గర్భంలో యాంత్రీకరణ పద్ధతితో కొనసాగుతున్న ఇసుక తవ్వకాల మూలంగా భూగర్భ జలాలు అడుగంటండంతోపాటు నదీ పాయల గమనం మారిపోయి తీర ప్రాంతంలో గతంలో విరివిరిగా నీటి నిల్వలు ఉండే ప్రాంతాలన్ని ఎడారులుగా మారిపోతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా మొదలుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకు గోదావరి విస్తరించిన తీర ప్రాంతాల్లో ప్రభుత్వ అనుమతులతో, అనధికారికంగా లోపాయికారి ఒప్పందాలతో ఏర్పడుతున్న ఇసుక ర్యాంపులు ధనార్జనే ధ్యేయంగా కొనసాగిస్తున్న అడ్డగోలు తవ్వకాల మూలంగా వర్షాకాలంలో అనేక భారీ ప్రమాదాలకు ఈ ర్యాంపులు కారణమవుతున్నాయి. ప్రస్తుత టీఎస్ఎండీసీ గణాంకాల ప్రకారం గోదావరి తీరంతోపాటు వాటి ఉప నదులు, వాగులపై అనుమతి పొందిన 26 ర్యాంపుల నుండి ఇసుక అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఒక్క ములుగు జిల్లాలోనే అత్యధికంగా 9 ర్యాంపుల నుండి నిరంతరం వేలాదిగా లారీలతో ఇసుక రవాణ జరుగుతుండగా సగానికి పైగా లారీలు కేవలం జీరో పర్మింట్‌తో జిల్లాల సరిహద్దులు దాటుతూ రాష్ట్ర రాజధానికి ఇసుక తరలిపోతుంది. దీంతోపాటుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు నుండి ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో ఓవర్ లోడ్‌తో ఒక్కోలారీ ద్వారా పరిమితికి మించి ఇసుక రవాణ చేసుకునే విధంగా ప్రభుత్వ శాఖలతో అంతర్గతంగా జరిగిన ఒప్పందాలతో ఇసుక కాంట్రాక్టర్లు రోజు వారీగానే ఒక్కో ర్యాంపు నుండి రూ.10లక్షలకు పైచిలుకు ఆదాయం అర్జించగా జీరో వ్యాపారంతో అదే స్థాయిలో ఇసుకను అక్రమ రవాణ చేసి వేల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దిపాటి నిబంధనలు కఠినతరం చేసినప్పటికీ అనేక ర్యాంపులకు మంత్రుల స్థాయి ప్రజాప్రతినిధుల నుంచి అండదండలు మెండుగా ఉండటంతో రాత్రి పగలు తేడా లేకుండా గ్రామీణ రోడ్డు, రాష్ట్ర రోడ్డు, జాతీయ రోడ్లపై భారీ లోడ్‌లో ఇసుక తరలించడంతో తీర ప్రాంతానికి అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదారులన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇసుక ర్యాంపుల అనుమతుల మాటున ప్రభుత్వ అధికారులు తుంగలో తొక్కుతున్న చట్టాల మూలంగా ప్రభుత్వ ఖజానాకు వాటిల్లుతున్న నష్టంపై ప్రభుత్వ పెద్దలు దృష్టిసారించాల్సి ఉంది.

# కారులో ఊపిరాడక చిన్నారి మృతి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :**



కార్డు డోర్లు లాక్ అవడంతో ఊపిరాడక చిన్నారి మృతి చెందిన సంఘటన మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... మణుగూరు మండలం సాంబాయిగూడెంలో నివాసం ఉంటున్న మడకం సాయికుమార్, లిఖిత దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిలో మూడేళ్ల చిన్నారి కల్నిషా(3) మంగళవారం సాయంత్రం ఆరుబయట ఆడుకుంటూ ఇంటిపక్కన నిలిపి ఉన్న కారులోకి వెళ్లింది. కారులోకి వెళ్లి డోర్ వేసుకోగానే కార్ సెంట్రల్ లాంకింగ్ కావడంతో కారులో ఉన్న చిన్నారిని ఎవరూ గుర్తించలేదు. తెలిసిన వారి ఇంట్లో ఉండి ఉండవచ్చునని భావించిన చిన్నారి తల్లిదండ్రులు పాప కోసం వెతుకులాట ప్రారంభించారు. ఈ క్రమంలో కారులో చిన్నారి ఇరుక్కుపోయిన విషయం గుర్తించేపటప్పటికీ చిన్నారి మృతి చెందింది. ఆయినా చివరి ఆశతో హుటాహుటిన మణుగూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే చిన్నారి మృతి చెంది ఉందని వైద్యులు ధృవీకరించారు. దీంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. చిన్నారి కల్నిషా మృతితో సాంబాయిగూడెంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# నిఘా నిల్...!! నిల్వ బిర్యాని ఫుల్...!!

**(మొదటి పేజీ తరువాయి..)**

రెస్టారెంట్ల నిర్వాహకులు క్యాష్‌గా మలుచుకుంటున్నారు. ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో ఈ సంస్కృతి రోజురోజుకు పెరిగిపోతోంది. రెస్టారెంట్‌కు వెళ్లి బోజనం చేసి వచ్చామని గొప్పగా చెప్పుకునే వాళ్లు కూడా ఉన్నారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు జనం కాస్త నాన్‌వెజ్ వైపు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. చికెన్ బిర్యాని, మటన్ బిర్యాని హోటళ్లలో తిన్నామంటే దాని కుండే కిక్ వేరేలా ఉంటుందని స్నేహితుల వద్ద బంధువుల వద్ద గొప్పగా చెప్పుకుంటుంటారు. కానీ పరిస్థితులు అందుకు అనుకూలంగా లేవన్న విషయాన్ని మర్చిపోతున్నారు. ప్రస్తుతం రెస్టారెంట్ల పరిస్థితి ఎలా ఉందంటే ఉదయం తయారు చేసిన బిర్యాని మరుసటి రోజు కూడా వడ్డించేందుకు నిల్వ ఉన్న బిర్యానిని వేడి వేడిగా ఉంచి ఆర్డర్లపై బోజనాన్ని అందిస్తున్నారు. వేడిగా ఉన్న బిర్యాని ఇప్పుడే వండినట్లుగా భ్రమింప చేసి కష్టమర్ల జేబులు ఖాళీ చేస్తున్నారు. ఆర్డర్ ఇచ్చాక తినక తప్పదు. ఒక వేళ నీరుపట్టి, వాసనపట్టి, దుర్గంధమయంగా ఉన్న కూడా బిల్లు కట్టి చేతిసమురు వదిలించుకోవాల్సిందే. ఇదేమని ప్రశ్నించే వారిపై రెస్టారెంట్ల నిర్వహకులు లేదా సిబ్బంది దాడులు దౌర్జన్యాలు బెదిరింపులకు సైతం దిగుతున్న ఘటనలు అక్కడక్కడ చూస్తునే ఉన్నాం.

**- ఖమ్మంలో విచ్చలవిడిగా రెస్టారెంట్ల నిర్వహణ -**

ఖమ్మం జిల్లాలో రెస్టారెంట్ల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. రెండు రోజుల క్రితం తీసుకువచ్చిన చికెన్‌ను డిఫ్ ఫ్రిజ్‌లో ఉంచి కష్టమర్లు తాకిడిని చూసి బిర్యాని తయారు చేస్తున్నారు. ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో తయారుచేసిన బిర్యాని అర్ధరాత్రి వరకు అదే బిర్యానిని పదే పదే స్టవ్‌పై వేడి చేసి కష్టమర్లకు సప్లయి చేస్తున్నారు. బిర్యాని రైస్ కేవలం మూడు గంటల వ్యవదిలో దాన్ని నాణ్యత కోల్పోయి నీరుగారుతుంటుంది. పదే పదే వేడి చేయడం వల్ల ఆ ఆహారాన్ని తిన్న వారికి క్యాన్సర్ వంటి రోగాలు, వస్తాయని, వైద్యులు వెల్లడిస్తున్నారు. మరికొందరు అస్వస్థకు లోనై ఆస్పత్రి పాలవుతున్నారు. తిన్నది అరగక బిర్యాని తినే సమయంలోనే థమ్సాప్, కూల్‌డింక్స్ వంటివి సేవిస్తూ ఉంటారు. మరికొందరు పాన్ నములుతారు. ఇంకొందరు శంకర్ వక్కపూడి, సొంపులు వంటివి నమిలి తాత్కాలిక ఉపశమనాన్ని పొందుతున్నారు. రోజులు తరబడి నిల్వ ఉన్న చికెన్, మటన్, ఫాన్స్ వంటివి ఫ్రిజుల్లో నిల్వ ఉంచి అప్పటికప్పుడు తయారు చేస్తున్నట్లుగా రెస్టారెంట్ల నిర్వహకులు పోజులు కొడుతున్నారు. రంగు రంగుల డబ్బాలు, బకెట్లు, ప్లేట్లలో బిర్యాని తీసుకువచ్చి ఆకర్షిస్తున్నారు. ఒక్కసారి రెస్టారెంట్లలోని బిర్యాని తయారు చేసే కిచెన్ రూమ్‌లోకి వెళ్లి చూస్తే వారి బండారం ఎలా ఉంటుందో కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. మరోసారి ఆ చాయలో వెళ్లాలంటేనే దుర్గంధ పరిమళం గుర్తుకు వస్తోంది. రెస్టారెంట్‌లో ఎక్కడ చూసిన అపరిశుభ్రత, ఫ్రిజ్‌లో నిల్వ ఉన్న తినుబండారాలు, రోజుల తరబడి నిల్వచేసిన మాంసపు పదార్థాలు దర్శనమిస్తున్నాయి. ధనార్జనే ధ్యేయంగా కొందరు రెస్టారెంట్ల నిర్వాహకులు కష్టమర్లకు ఇటువంటి వంటకాలు వడ్డించి సొమ్ము చేసుకుంటున్నారే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విచ్చలవిడిగా గల్లికొక రెస్టారెంట్‌ను ఏర్పాటు చేసుకొని కష్టమర్లను ఆకర్షిస్తున్నారు.

**- ఆఫర్లు ప్రకటించి జెబులు ఖాళీచేస్తున్న కేటుగాళ్లు -**

బిర్యాని అనగానే ఆశతో రెస్టారెంట్లకు వచ్చిన కష్టమర్లకు నాణ్యత లేని నిల్వఉన్న బిర్యానిని అంటగట్టి జేబులు ఖాళీ చేస్తున్నారు. ఖమ్మంలో శివమెత్తిన ఓ హోటల్ నిర్వహకుడు ఏకంగా బజారుకు ఒక బిర్యాని రెస్టారెంట్‌ను ఏర్పాటు చేసుకొని విందుల పేరుతో డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సాంబశివుని రూపమెత్తి వీధి వీధిన పసందైన విందు ఆహా ఏమి రుచి అంటూ విస్తృతంగా ప్రచారం చేపట్టి రెస్టారెంట్లను నిర్మించారు. ఎక్కడ చూసినా నిల్వ ఉన్న బిర్యాని మీకు దర్శనమివ్వక మానదు. ఆయా రెస్టారెంట్‌లో బిర్యాని తయారి అనేది లేదు. ఒక చోట బిర్యాని తయారు చేసి పార్శల్ రూపంలో మూటలు కట్టి వాహనాల్లో ఆయా సెంటర్లకు తరలిస్తుంటారు. ఎక్కడైతే బిర్యాని అయిపోయిందో అక్కడికి మరో చోట నుంచి తెప్పించే వరకు కష్టమర్లను అక్కడే వేయిటింగ్ చేపిస్తుంటారు. కిచెన్ రూమ్‌లో అప్పటికప్పుడే బిర్యాని తయారు చేసినట్లు వేడి వేడిగా ప్లేటులో వడ్డించడం వారి వంతుగా మారింది. తినేవారికి తెలుస్తోంది. ఆ విందులో పస లేదని నీరుగారిన బిర్యానిలో రుచిని పక్కన పెట్టి రోజుల తరబడి నిల్వ ఉన్న మాంసం దుర్వాసన వ్యక్తం కావడం అదే విషయాన్ని కొందరు కష్టమర్లు సంబంధిత నిర్వహకుల దృష్టికి తీసుకువెళ్లిన సమయంలో వారిపై దురుసుగా ప్రవర్తించడం, దౌర్జన్యానికి దిగడం, అవసరమైతే దాడులు కూడా దిగడానికి తెగబడుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన రెస్టారెంట్లు ఆ దిశగా పనిచేయకుండా ఆఫర్ల మీద ఆఫర్లు పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఖమ్మంలో ఓ వ్యాపారి చిన్నపాటి రెస్టారెంట్‌ను నెలకొల్పి సంవత్సరం తిరగకముందే గల్లికి ఒక రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశాడంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆహా ఏమి రుచి అంటూ పెద్ద పెద్ద పోస్టర్లు, బ్యానర్లు, ఫెక్సీలు, ఆటోలపై స్టిక్కర్ పోస్టర్లు అంటించి కష్టమర్ల జేబులు ఖాళీ చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒక పర్సన్ ఆఫర్ల పేరుతో ఆకర్షిస్తున్నారు. ఒక వ్యక్తి అతనితో పాటు ఓ చిన్నపిల్లవాడు బిర్యాని తింటే రూ.199/-లు ఇద్దరు వ్యక్తులు మరో పిల్లవాడు బోజనం చేస్తే రూ.399/-లు ఆఫర్లు విధించారు. ఒక వ్యక్తి పెరిగినందుకు ఏకంగా రూ.200/-లు బిల్లు విధిస్తున్నారు. కేవలం రూ.100/-లకే బిర్యాని అంటూ ప్రచారం చేస్తూ ముగ్గురు వ్యక్తులు ఇద్దరు పిల్లలు బోజనం చేసే బకెట్ అందిస్తే ఏకంగా ఒక్క రూపాయి తక్కువ రూ.600/-లు బిల్లు చేతిలో పెడుతున్నారు. 5గురు వ్యక్తులు ఇద్దరు పిల్లలకు బోజనం బిర్యాని సరిపోయే రెడ్ బకెట్ అందిస్తున్నామని. దీనికి రూపాయి తక్కువ రూ.800/-లు విధిస్తున్నారు. ఇలా ఇష్టానుసారంగా ధరలు నియంత్రణ లేకుండా ఎవరికి వారుగా జేబులు నింపుకుంటున్నారు. నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేస్తున్నారు.

**- నిద్రావస్థలో ఫుడ్ సెఫ్టీ అధికారులు -**

ఖమ్మంలో విచ్చలవిడిగా రెస్టారెంట్లు కొనసాగుతున్నాయి. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను కష్టమర్లకు సరఫరా చేస్తున్నారు. ఎప్పటికప్పుడు నాణ్యమైన తాజా బోజనాన్ని ఆహార పదార్థాలను సరఫరా చేయాల్సిన రెస్టారెంట్లు, హోటళ్లు, కర్రి పాయింట్లు ఆ దిశగా పనిచేయకుండా నిల్వ ఉన్న పదార్థాలను అందిస్తూ ఉండటంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వీటిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి సంబంధిత వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సి ఫుడ్ సెఫ్టీ అధికారులు నిద్రావస్థలో మునిగిపోతున్నారు. ఖమ్మంలో 28 రెస్టారెంట్లు, 15 హోటళ్లు 250 కర్రిపాయింట్లు ఉన్నట్లు లెక్కలు చూపిస్తున్నప్పటికి అనుమతులు లేని హోటళ్లు కర్రి పాయింట్లు రెస్టారెంట్లు అనేకం దర్శనమిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవడం లేదు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఒకే చోట బిర్యాని తయారు చేసి పలు బ్రాంచీలకు తరలిస్తూ మరుసటి రోజు కూడా అదే బోజనాన్ని వేడి చేసే వడ్డించే అంశంపై నిఘా ఉంచి సంబంధిత నిర్వహకులపై చర్యలు తీసుకోవాల్సిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కనీసం అటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.శాంపిల్స్ తీసుకొని వాటి రిపోర్టు వచ్చాక సంబంధిత నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవడం కాని సీజ్ చేయడం కాని చేసిన దాఖలాలు కూడా లేవు. వ్యాపారులతో లాలూచి పడి నెలసరి డబ్బులు దండుకుంటూ చేయి చాచే దోరణికి అలవాటు పడిన కొందరు అధికారులు చూసి చూడనట్లు రెస్టారెంట్ల నిర్వహకుల పట్ల ఉదాసినంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఎవరికి వారుగా కొందరు సిబ్బంది నెలసరి వసూళ్లు చేపడుతూ తనిఖీకి వచ్చే క్రమంలో ముందస్తుగా సమాచారం ఆయా రెస్టారెంట్లకు ముందుగానే చేరవేస్తున్నారనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఖమ్మంలో ఓ వ్యాపారి తన బ్రాంచీలను మమత రోడ్, ఇల్లందు క్రాస్ రోడ్, కృషి భవనం రోడ్ మార్గంలో, మోర్ సమీపంలో, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, రైల్వే స్టేషన్ పాత మున్సిపల్ కస్పాబజార్ రోడ్, గాంధీచౌక్ ఇలా చెప్పుకుంటూ పోతే గల్లి గల్లికి రెస్టారెంట్‌ను నెలకొల్పి జనం జెబులు ఖాళీ చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లు, కర్రి పాయింట్లపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిర్వహకులకు తలొగ్గి వారి ఇచ్చే తాయిలాలకు తల ఊపి యదారాజ తద ప్రజా అనే రూపంలో చుట్టపు చూపుకు వచ్చినట్టు వచ్చి హడాహుడి సృష్టించి వెళ్లుతున్నారే తప్ప కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కరోనా సీజన్‌లో వివిధ శాఖలకు చెందిన అధికారులను ఒక టీమ్‌గా ఏర్పాటు చేసి రెస్టారెంట్లపై దాడులు నిర్వహించిన సందర్భంలో అనేక వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. అటువంటి టీమ్‌ను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బిర్యాని పాయింట్ల పేరుతో దోపిడి చేసే కేటుగాళ్ల పట్ల అధికార యంత్రాంగం వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు.

# మల్లన్నకు మద్దతు ఇచ్చిన ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు

-కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా -సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న





**సత్తుపల్లి, మే 22, ప్రభాతవార్త:**
ఖమ్మం, నల్గొండ, వరంగల్‌లో శాసన మండలి పట్ట భద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న గెలుపుకోసం సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రైవేటు కళాశాలలు, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, మరియు ఉపాధ్యాయులు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు సత్తుపల్లిలో మాధురి పంక్షన్ హాలులో మరియు గీతమ్స్ డ్రిగీ కళాశాలలో బుధవారం వేరు వేరుగా జరిగిన సమావేశాల్లో పూర్తి మద్దతునిస్తున్నట్లు కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మాధురి పంక్షన్‌హాలులో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలైన పసుపులేటి నాగేశ్వరరావు, మందపాటి ప్రభాకర్‌రెడ్డి, నాయుడు వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలలో యాజమాన్యాలు ఉపాధ్యాయులు దాదాపు 2 వేల మంది తమ మద్దతును ప్రకటించారు. అలాగే గీతమ్స్ డిగ్రీ కళాశాలలో కళాశాలల యజమానులు దొడ్డా శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, కూసంపూడి మధుసుధనరావుల ఆధ్వర్యంలో గీతమ్స్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని కళాశాలల యజమానులు, ఉపాధ్యాయులు తీన్మార్ మల్లన్నకు తమ సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆయా సమావేశాల్లో హాజరైన ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజల సమస్యల కోసం విద్యావంతులైన నిరుద్యోగ యువతీ, యువకుల హక్కుల కోసం పోరాడే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 27న జరిగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. అవినీతి అక్రమాలను వెలికితీసిన మల్లన్నపై గత ప్రభుత్వం ఎన్నో కేసులు పెట్టి జైలుకు పంపించినప్పటికీ రాజీ లేని పోరాటం చేస్తూ వస్తున్నారని, అలాంటి వ్యక్తిని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ప్రజల దగ్గరకు విద్యను చేర్చినవారని మల్లన్న అన్నారు. శ్రీ చైతన్య, నారాయణ పాఠశాలలు బోగస్ పాఠశాలలుగా ఉన్నాయే తప్ప వాటి ద్వారా విద్యార్థులకు ఎటువంటి నాణ్యమైన విద్య అందించడం లేదని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలల టీచర్లకు ప్రతి నియోజకవర్గంలో 200 నుండి 300 వరకు ఇళ్లు కేటాయించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, వారికి 12 నెలల జీతంతోపాటు ఉద్యోగ భద్రత, ఒక ఇళ్లు, హెల్త్ కార్డు విషయంలో వారికి న్యాయం చేస్తానని ఈసందదర్భంగా మల్లన్న వారికి హామీ ఇచ్చారు. పట్ట భద్రులైన విద్యావేత్తలకు, నిరుద్యోగులకు న్యాయం చేసానని చెప్పి గెలిచిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆ పధవికి రాజీనామా చేసి పట్ట భద్రులైన విద్యావంతులను, నిరుద్యోగులను మోసం చేశాడని పల్లాపై మల్లన్న విరుచుకుపడ్డారు. తాను 200 మంది పేదలకు ఆపరేషన్ చేయించి ఆదుకున్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తనకు పధవులు, డబ్బు సంపాదన అవసరం లేదని, ప్రజల జీవితాల్లో మార్పు కోసం బాధ్యతగా పని చేస్తున్నానని ఈ సందర్భంగా విద్యావేత్తలకు మల్లన్న సూచించారు. 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటి వేసి తనను మెజార్టీ ఓట్లతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు హాజరైన వారిలో ఉన్నారు.

# నకిలీ విత్తనాల కట్టడికి 21 జాయింట్ టాస్క్‌ఫోర్స్ బృందాలు

**దుకాణాల్లో ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు**
**నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు**
**అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దుల్లో నిఘా వ్యవస్థ పటిష్టం**

**కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:**
నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ హెచ్చరించారు. నకిలీ, కల్తీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ విత్తన కార్పొరేషన్, పోలీస్ బలగాలతో 21జాయింట్ టాస్క్‌ఫోర్స్ బృందాలను ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన, దుకాణాలలో ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో కల్తీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదే విధంగా నకిలీ విత్తనాల విక్రయాలలో గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా ఉంటుందన్నారు. తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామన్నారు. ప్రధానంగా గుర్తింపు పొందిన విత్తన దుకాణాల్లో విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. అదే విధంగా ఏ ప్రాంతంలోనైనా ఖచ్చితమైన కంపెనీ పేరు, బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే



వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు కానీ, మండల వ్యవసాయ శాఖాదికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసిరకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు జిల్లా పరిధిలోని విత్తన ఎరువుల దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాల సమస్యలను నియంత్రించేందుకు ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను పటిష్టం చేసినట్లు తెలిపారు. దానికి తోడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి దుకాణాదారు నుంచి రశీదు తీసుకోవాలన్నారు. నగరంతో పాటు మండలాల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, కామేపల్లి ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్‌ల సారథ్యంలో పోలీసులు బుధవారం ముమ్మరంగా మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు.

## మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**శాలిగౌరారం ప్రభాతవార్త:**
2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 8వ తరగతి విద్యార్థులకు డిసెంబర్ 10వ తేదీన నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్‌కు వల్లాల మోడల్ స్కూల్ విద్యార్థులు దండెంపల్లి నికేష్, పాక శ్రీవిద్య అర్హత సాధించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణి తెలిపారు. ఈ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.12వేల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అందజేస్తారు.

# నేరాలు-దారుణాలు

## రెండు కేజీల గంజాయి పట్టివేత

**దమ్మపేట రూరల్ ,మే 22 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం స్థానిక పట్టణ శివారులోని గోపాలపురం జంక్షన్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా రెండు కేజీల గంజాయి పట్టుబడినట్లు స్థానిక పోలీస్ ఎసై సాయికిషోర్ రెడ్డి తెలిపారు. చిల్లగుంపు గ్రామానికి చెందిన కొయ్యల సత్తిబాబు (57) పల్సర్ బైక్ పై దమ్మపేట వైపు నుండి, పాల్వంచ వైపు తరలిస్తుండగా మార్గమధ్యంలో పట్టుబడ్డారని అన్నారు. ఈ విషయమై ఎసై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మనోవర్తి చెల్లించనందుకు జైలుశిక్ష

**కొత్తగూడెం లీగల్, మే 22 - ప్రభాతవార్త:**
మనోవర్తి చెల్లించనందుకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివనాయక్ బుధవారం తీర్పు చెప్పారు. పాల్వంచ వనమా కాలనీకి చెందిన పానుగోటి మనీషాను అదే ప్రాంతానికి చెందిన వినయ్ 2023 జూన్ 13 నుంచి రూ.44 వేలు మెయింటినెన్స్ చెల్లించనందుకు, కోర్టుకు హాజరుకానందున ఉప్పుశెట్టి సునీల్‌కుమార్ న్యాయవాదిని కమిషనర్‌గా నియమించారు. కోర్టు కమిషనర్ పానుగంటి వినయ్‌ను కోర్టులో హాజరు పర్చగా విచారించిన అనంతరం వినయ్‌కు నెల రోజుల జైలు శిక్షవిధిస్తూ తీర్పు చెప్పారు. మనీషా తరపున న్యాయవాదులు యుగంధర్, మౌనికలు వాదించారు.

## వ్యక్తికి ఆరు నెలలు జైలుశిక్ష

**కొత్తగూడెం లీగల్, మే 22 - ప్రభాతవార్త:**
వ్యక్తికి ఆరు నెలల జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ బత్తుల రామారావు బుధవారం తీర్పు చెప్పారు. అప్పటి ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు కథనం ప్రకారం... 2019 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దమ్మపేట సెంటర్‌లో 2019 ఏప్రిల్ 9న వాహన తనిఖీ చేస్తుండగా హోండా యాక్టీవా స్కూటర్‌పై వస్తున్న వ్యక్తిని ఆపి స్కూటర్‌ను పరిశీలించగా ఇంపీరియల్ బ్లూ, రాయల్ గ్రీన్ విస్కీ బాటిల్స్, మధుర సిరాజ్ వైన్ మొత్తం 147 క్వార్టర్ బాటిళ్లను కొత్తగూడెం కూలీలైన్‌కు చెందిన కుసుమ శ్రావణ్ అక్రమ రవాణా చేస్తుండగా పంచుల సమక్షంలో పంచనామా ద్వారా స్వాధీన పర్చుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ముగ్గురు సాక్షులను విచారించిన అనంతరం కోర్టులో నేరం రుజువు అయినందున కుసుమ శ్రావణ్‌కు ఆరు నెలల జైలుశిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్‌ను ఏపీపీ లావణ్య నిర్వహించారు. ఇప్పటి ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, పాల్వంచ కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎక్సైజ్ కానిస్టేబుల్ రామకృష్ణలు సహకరించారు.

## పేకాట స్థావరంపై దాడి

**ఎర్రుపాలెం, మే 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామ ఫారెస్ట్ ల్యాండ్ శివారుల్లో పేకాట స్థావరంపై మంగళవారం మధ్యాహ్న సమయంలో ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేశారు. పేకాటతోపాటు బెట్టింగ్‌కు పాల్పడుతున్నారనే సమాచారం మేరకు దాడులు చేశామని ఎస్ఐ తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.6120నగదును స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా మిగిలిన వారు పరారీలో ఉన్నారని వారిని త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత



**పాల్వంచ క్రైం, మే 22 - ప్రభాతవార్త:**
పాల్వంచ మండలం తోగ్గూడెం గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని అటవీ అధికారులు పట్టుకున్నారు. పాల్వంచ కలప డిపోకు లారీని తరలించారు.




# గిరిజనులు వ్యాధుల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



భద్రాచలం, ప్రభాతవార్త : మారుమూల ఆదివాసీ, గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలు వర్షాకాలంలో వ్యాధుల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి రోగాలు దరి చేరవని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన కుటుంబాలు ప్రతి రోజు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, ప్రభుత్వం తరుపున సరఫరా చేసే మంచినీటి పైపులు ఎలాంటి లీకులు లేకుండా జాగ్రత్త వహించాలని, గ్రామపంచాయతీ, పట్టణ ప్రాంతాల్లో వాటర్ ట్యాంక్స్ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుని ట్యాంకులపై మూత పెట్టి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామపంచాయతీ వారికి తెలియజేయాలని ఆయన అన్నారు. వర్షాకాలం వర్షపు నీరు మంచినీటితో కలిసి జంతు కళేబరాలు, చెత్తాచెదారం కలవడం ద్వారా మంచినీటి కలుషితం అయ్యే అవకాశం ఉంది. కనుక తప్పనిసరిగా క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే తాగాలని, పిల్లలు, పెద్దలు భోజనానికి ముందు మరుగుదొడ్డికి వెళ్ళి వచ్చాక చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, పట్టణాలలో, గ్రామాలలో ఆరుబయట రోడ్డుపై తయారు చేయు తినుబండారాలు ఇతర పదార్థాలు ఇష్టం వచ్చినట్లు తినకూడదన్నారు. కూరగాయలు, ఆకుకూరలు శుభ్రంగా కడిన తరువాత మాత్రమే కోసుకుని తినాలని, చిన్నపిల్లలు ఆరు బయట తిరిగినప్పుడు తప్పనిసరిగా చెప్పులు వేసుకోవాలని, లేనిచో మట్టిలో ఉన్న చిన్న క్రిములు, నులి పురుగులు ఏలికపాములు, కాళ్ళ ద్వారా, చేతుల ద్వారా పిల్లలకు కడుపులోకి వెళ్ళి నులి పురుగుల తయారై పిల్లలు తినే ఆహారాన్ని జీర్ణం కాకుండా చేస్తాయని, తద్వారా రక్తహీనత తగ్గి అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని, అందుచేత గిరిజన ప్రాంత గిరిజన కుటుంబాలు ఈ యొక్క జాగ్రత్తలు పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఎవరైనా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని, అందుచేత గిరిజన ప్రాంత గిరిజన కుటుంబాలు ఈ యొక్క జాగ్రత్తలు పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఎవరైనా అనారోగ్యానికి గురి అయితే తప్పనిసరిగా దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళి వైద్య పరీక్షలు చేయించుకుని, డాక్టర్లు, ఏఎన్ఎం, ఆశావర్కర్‌లు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలని ఆయన కోరారు.

## కామ్రేడ్ పర్సా సత్యనారాయణకు సీఐటీయూ ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ పర్సా సత్యనారాయణ అని ఆయన మార్గంలో కార్మిక, ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సీఐటీయూ నాయకులు బండారు శరత్‌బాబు, ఎం.వీ.ఎస్.నారాయణలు పిలుపునిచ్చారు. కార్మిక ఉద్యమ నిర్మాత స్వాతంత్ర్య పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ పర్స సత్యనారాయణ 8వ వర్ధంతి సభ సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వై.వెంకట రామారావు అధ్యక్షతన జరిగింది. కామ్రేడ్ పర్సా సత్యనారాయణ చిత్రపటానికి ఎం.వీ.ఎస్.నారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గడ్డం స్వామి, మురళీకృష్ణ, ముత్తయ్య, చెన్నుపాటి హమాలీ నాయకులు సాయి, మాస్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని విస్తృత ప్రచారం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రుల ఇండ్ల వద్దకు వెళ్ళి భారతీయ జనతా పార్టీ బలపరిచిన గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టణంలోని బూత్ నెంబర్ 230,231,232,233,234 బూత్‌లలో 1వ వార్డు నుంచి 20వ వార్డు నెంబర్ వరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రామ్మోహన్‌రావు, సూరత్ సుదర్శన్, వ్యాసారపు నాగమణి, బోడ సత్యనారాయణ, ఆవుల సుబ్బారావు, ములిశెట్టి నిఖిల్, క్రాంతిబాబు, ముత్యాల శ్రీనివాస్, ఎం.కోటేశ్వరి, దేవరపల్లి వెంకటేశ్వరరావు, సమీరా, అన్నం హరీష్, సాయిలక్ష్మణ్, ఓ.సాయి, మోహన్‌కృష్ణ, అల్లాడి సుబ్బయ్య, కనసాని శ్రీనివాస్, పర్వతనేని రవి, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడు రబ్బాని కుటుంబాన్ని పరామర్శించిన రేగా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు ఎం.డీ.రబ్బాని కుమారుడు అజ్మత్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు బుధవారం లక్ష్మీనగరం గ్రామంలోని రబ్బాని కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలుపుతూ ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో అన్నెం సత్యనారాయణమూర్తి, కొత్తూరి సీతారామారావు, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో అన్ని కాలనీల్లో పట్టభద్రులను కలిసి మే 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రాడ్యుయేట్ ఓటర్‌లను కలిసి విజ్ఞప్తి చేశారు. మండల సమన్వయ కమిటీ నాయకులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, అకోజు సునీల్‌కుమార్, కోటగిరి ప్రమోద్‌కుమార్, రేపాక పూర్ణచందర్‌రావు, ఉడత రమేష్, పడిసిరి శ్రీనివాసరావు, కాపుల సూరిబాబు, అయినాల రామకృష్ణ, సి.హెచ్.సీతామహాలక్ష్మి, పట్టాభి, నరసింహులు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రమేష్ గెలుపు కోసం ప్రచారం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిమిక్రీ కళాకారుడు జెల్లారపు రమేష్ గెలుపు కోసం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిమిక్రీ కళాకారుడు రమేష్ గెలుపు కోసం లక్ష్మీనగరం గ్రామంలో ఆయన విస్తృత ప్రచారాన్ని నిర్వహించాడు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న రమేష్‌కు సీరియల్ నెం.31 మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఒక కళాకారుడిగా తోటి కళాకారుడికి మద్దతు తెలుపుతున్నామని లక్ష్మీనగరంలో వివిధ పట్టభద్రుల ఓటర్ల దగ్గరికి వెళ్ళి ఆయన అభ్యర్థించారు. కళాకారుడిగా రమేష్‌తో తనకున్న స్నేహానికి విలువ ఇచ్చి బీఆర్ఎస్ పార్టీకు రాజీనామా చేస్తున్నట్లు స్వతంత్య అభ్యర్ధి రమేష్‌ను బలపరుస్తున్నట్లు పిలకా నాగేందర్‌రెడ్డి విలేకర్లకు తెలిపారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రానున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న రాకేష్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో అమలు కాని వాగ్దానాలతో గద్దె ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయలేక కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు విఫలం అయ్యాయని, ప్రజల్లో కాంగ్రెస్ చేసిన అబద్దపు వాగ్దానాలను తీసుకుని వెళ్ళి వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం పట్టభద్రుల ఓటర్లను చైతన్య పరిచి బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మానె రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, ఎంపీపీ రేసులక్ష్మి, జానిపాషా, సోడి జ్యోతి, సరియం సీతారాం, కే.సీతారామారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.


## సిరిగుండం గ్రామంలో వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు వలస గొత్తికోయ గ్రామమైన సిరిగుండం గ్రామంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి మొబైల్ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో డా.పుల్లారెడ్డి మాట్లాడుతూ ... సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని శుభ్రమైన నీటిని తాగాలని ఆయన వివరించారు. గ్రామంలో ఉన్న ప్రజలకు ఆరోగ్య సంబందిత విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ సాగర్, హెల్త్ అసిస్టెంట్ చలపతి, ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రెండు రాష్ట్రాల్లో నిరుద్యోగులకు టోకరా...

## -ఉద్యోగాల పేరుతో లక్షల్లో వసూళ్లు-న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు





(ఎర్రుపాలెం-ప్రభాతవార్త):
ఉద్యోగాలు ఇప్పిస్తానని ఓ వ్యక్తి అమాయక ప్రజలతోపాటు నిరుద్యోగులను మోసం చేస్తూ అందినకాడికి దోచుకుంటున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పలువురి నుంచి లక్షలాది రూపాయలు దండుకున్నాడు. ఏపీలోని వీర్లపాడు మండలానికి చెందిన జనార్థన్‌రావు అలియాస్ సూర్యనారాయణ అనే వ్యక్తి స్కూల్, కాలేజీలను టార్గెట్‌గా చేసుకొని పేద పిల్లలకు ఫీజులు కడతామని ఒకచోట వైవీరావు సంస్థ నుంచి ఫీజులు కడతామని మరోచోట రిటైర్డ్ జడ్జి దగ్గర పనిచేస్తున్నానని నమ్మబలికాడు. అమెరికా ఇతర దేశాల నుంచి ఫండ్స్ వస్తాయని ఆనిధులను విద్యార్థుల అకౌంట్లోకి నేరుగా వేయాలంటూ ఒక్కొక్కరి బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయాలంటే రూ.500ఖర్చవుతుందని తెలిపాడు. విద్యార్థులకు నేరుగా అకౌంట్లోకి డబ్బులు పడతాయని చెప్పి విద్యార్థులను దోచుకున్నాడు. ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఓ బాధితుడు జనార్థన్‌రావుపై ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అటెండర్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ రూ.7.50లక్షలు వసూలు

ఇదిలా ఉంటే ఏపీలోని కంకిపాడు గ్రామంలో అటెండర్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ 15మంది బాధితుల నుంచి రూ.50వేలు చొప్పున వసూలు చేశాడు. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎంతో ఆశపడిన నిరుద్యోగులు ఎప్పుడు ఫోన్ చేసి స్విచ్ఛాఫ్ వస్తుండటంతో తాము మోసపోయామని లబోదిబోమంటున్నారు. గత ఆదివారం ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఓ యువకుడిపై ఆర్డీవో ఆఫీసులో ఉన్న ఆర్సీ బుక్ పోయిదంటూ కేసు పెట్టగా అసలు విషయాలు బయటకు వచ్చాయి. ఎస్ఐ వెంకటేష్‌కు బందర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్‌సీ బుక్‌కు సంబంధించి ఎర్రుపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి దొంగిలించాడంటూ ఫిర్యాదు చేయగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎర్రుపాలెంలోని బీసీ కాలనీకి చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయాలు బయటకు వచ్చాయి. తనకు ఎటువంటి సంబంధం లేదని జనార్థన్‌రావు అనే వ్యక్తికి రూ.1.75లక్షలు ఇవ్వగా ఉద్యోగం రాలేదని అడిగినందుకు తనపై తప్పుడు కేసు పెట్టడం జరిగిందని పేర్కొన్నాడు. ఈ విషయమై బాధితుడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జనార్థన్‌పై కేసు నమోదు అయినప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.

ఇదిలా ఉంటే జనార్థన్‌రావు పలువురికి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ తల్లిదండ్రుల వద్దనుంచి తీసుకువెళ్లి బందర్‌లోని ఓ లాడ్జిలో ఉంచి వారితో అసాంఘీక కార్యకలాపాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయాలు బయటకు వెళితే ప్రమాదమని, నా వెనుక పెద్దపెద్ద ఆఫీసర్లు ఉన్నారంటూ వారిని బెదిరించారంటూ కూడా బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా రెండు రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని పలువురు బాధితులు ముక్తకంఠంతో కోరుతున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## నేటి రాజకీయాలకు ఆదర్శనీయుడు మందడపు



మధిరరూరల్, మే 22, ప్రభాతవార్త:
నేటి రాజకీయాలకు కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు ఆదర్శనీయుడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని మల్లారం గ్రామంలో కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు మూడో వర్థంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ఎర్రజెండాతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అదే ఒరవడిని మందడపు నాగేశ్వరరావు అనుసరించి అందరికి మార్గదర్శకుడిగా నిలిచారని కొనియాడారు. పేదల పక్షాన నిలబడి గ్రామ ఎంపీటీసీగా గెలుపొందారన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో మల్లారం గ్రామపంచాయతీ స్థానాన్ని కైవసం చేసుకోవాలన్నారు. అందుకు ప్రతి సీపీఐ కార్యకర్త శక్తివంచన లేకుండా కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, జమ్ముల జితేందర్‌రెడ్డి, బెజవాడ రవిబాబు, తోట రామాంజనేయులు, మందడపు రాణి, వూట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్ ఎంట్రెన్స్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



మధిరరూరల్, మే 22, ప్రభాతవార్త:
ఈనెల 24వతేదీన జరుగనున్న పాలిసెట్ ఎంట్రెన్స్ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా పాలిసెట్ కోఆర్డినేటర్ మల్యాల రామస్వామి తెలిపారు. బుధవారం ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించనున్న టీవీఎం, సీపీఎస్ ఉన్నత పాఠశాలల్లోని కేంద్రాలను ఎంఈవో వై.ప్రభాకర్‌తో కలిసి పరిశీలించారు. టీవీఎం పాఠశాలలో 220మంది, సీపీఎస్ పాఠశాలలో 190మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. విద్యార్థులతో సహా ఇన్విజిలేటర్లు ఎవరూ కూడా పరీక్షా కేంద్రానికి సెల్‌ఫోన్, స్మార్ట్‌వాచ్ తీసుకొని రావొద్దని సూచించారు. ఉదయం 10గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి



మధిరరూరల్, మే 22, ప్రభాతవార్త:
నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ కోరారు. బుధవారం రాత్రి మధిరలోని పలు దుకాణాల్లో పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రావూరి శ్రీనివాసరావు, కనుమూరి వెంకటేశ్వర్లు, యన్నంశెట్టి అప్పారావు, పరిశా శ్రీనివాసరావు, అరిగె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా రాకేష్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



నూతనకల్,22మే,ప్రభాతవార్త:
ఈ నెల 27న జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎనుగుల రాకేష్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుంగతుర్తి మాజి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు,పట్టభద్రుల సమావేశంలో పాల్గొని నాయకులకు ఎన్నికలకు సంబందించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు ప్రతి ఒక్కరూ తెలంగాణలో జరిగిన ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, కెసిఆర్ చేసిన పనులను ఒక్కసారి నెమరు వేసుకొని తెలంగాణ అభివృద్ధికి పాటుపడిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరువవద్దని గుర్తు చేసి ఖచ్చితంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మీ మొదటి ప్రాధ్యాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిశీలకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, వైస్ ఎంపిపి జక్కి పరమేష్, తుంగతుర్తి మార్కెట్ కమిటి డైరెక్టర్ గాజుల తిరుమల రావు, నాయకులు సురేందర్ నాయక్, చూడి లింగారెడ్డి, కొచ్చర్ల బాబు, మహేశ్వరం మల్లిఖార్జున్,రేసు వెంకటేశ్వర్లు, గాదుదుల లింగరాజు, మొగుళ్ల వెంకన్న గౌడ్, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయకుమార్, వీరు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



ఎర్రుపాలెం, మే 22, ప్రభాతవార్త:
వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రులందరూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మల్లన్న గెలిపించి చట్టసభల్లోకి పంపిస్తే మన గొంతుకై విన్పిస్తాడని, నిరుద్యోగ యువతీయువకులకు అండగా నిలుస్తాడని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావెద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు శీలం ప్రతాపరెడ్డి, బండారు నర్సింహారావు, అనుమోలు కృష్ణారావు, మల్లెల లక్ష్మణ్‌రావు, జానీబాషా, దేవరకొండ శ్రీనివాసరావు, పాండురంగారావు, కంచర్ల శ్రీనివాసరావు, శీలం వెంకట్రామిరెడ్డి, గూడేటి బాబూరావు, యన్నం పిచ్చిరెడ్డి, నర్సయ్య, మొగిలి అప్పారావు, రామారావు, బాబూరావు, మందా కాంతారావు, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, సుధాకర్‌రెడ్డి, బాజీ, దేవరకొండ సుధాకర్ పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

నూతనకల్,22మే,ప్రభాతవార్త:
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులందరూ కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నూతనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజయ్య కోరారు. నిరుద్యోగుల,ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు గళం ఎతినత నిరసించి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి కృషి చేసిన తీన్మార్ మల్లన్నను పట్టభద్రులంతా ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# అమలుకాని హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది

- వడ్లు కొనే దిక్కు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు- ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి
- పట్టభద్రులు రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి- అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు





*చంద్రుగొండ, మే 22 - ప్రభాతవార్త:* అధికారమే దాహంగా కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రమైన చంద్రుగొండతో పాటు తిప్పనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం కోసం అమలు కాని హామీలను మేనిఫెస్టోలో పొందుపర్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. రైతులు పండించిన వడ్లకు రూ.500 బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే ఇస్తానని చెప్పడం సరికాదని అన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న గృహిణీలకు రూ.2500 మహాలక్ష్మీ పథకం ఇస్తానని చెప్పి మహిళలను కూడా మోసం చేశారని, నిరుద్యోగులకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మాట తప్పారన్నారు. మళ్లీ ఇలాంటి ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దని అన్నారు. ప్రజల కోసం గళం వినిపించే నేత రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దారా వెంకటేశ్వరరావు, మేడా మోహన్‌రావు, సత్యనారాయణ, నరుకుళ్ల వాసు, చాపలమడుగు రామరాజు, అప్పాజీ, గాదె లింగయ్య, సూర వెంకటేశ్వర్లు, కొండా, అంచ కృష్ణ, అంజనరావు, చిన్నం రామకృష్ణ, బీరకాయల వెంకటేశ్వర్లు, మల్లేష్, ప్రవీణ్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం



*లక్ష్మీదేవిపల్లి, మే 22 - ప్రభాతవార్త:* లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం గ్రామంలో బానోత్ వాణి అనే 23 ఏళ్ల గర్భిణీకి పురిటినొప్పులు రావడంతో భర్త రమేష్ 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటీ కైక, పైలెట్ హరిశంకర్ కారుకొండ రామవరం చేరుకొని వానిని తీసుకొని ప్రథమ చికిత్స నిర్వహిస్తూ ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లోనే కాన్పు చేయడం జరిగింది. బానోత్ వాణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా వీరిద్దరిని రామవరం మాతాశిశు సంక్షేమ ఆస్పత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది.

## తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఎడవల్లి ప్రచారం

*కొత్తగూడెం, మే 22 - ప్రభాతవార్త:*





కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం వేపలగడ్డలో ఉన్న అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీలో మిత్రపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపులో భాగంగా రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ విస్తృతంగా ప్రచాంర నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అబ్దుల్‌కలాం కాలేజీలో యాజమాన్యంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎడవల్లి మాట్లాడుతూ... నిజాన్ని నిర్భయంగా ప్రశ్నించే నాయకుడు, స్నేహశీలి మృదు స్వభావి, తప్పును నిక్కచ్చిగా నిలదీసే వ్యక్తి మన మల్లన్న, మనం అందరం కూడా హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మన విద్యార్థుల కోసం, కాలేజ్ ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం మన కోసం పాటుపడతాడు, కష్టం వచ్చింది అంటే ఎక్కడికైనా వస్తాడు వారి కష్టాల్లో పాలుపంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి రాజశేఖర్, రాయల శాంతయ్య, ముత్యాల హనుమంతరావు, మండే వీరహన్మంతరావు, బీఎన్ చారీ, సాంబయ్య, కట్ట సోమయ్యలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన నూతన గ్రంథాలయ చైర్మన్ రియాజ్



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 22 - ప్రభాతవార్త:* నూతన గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ మహ్మద్ రియాజ్ బుధవారం కొత్తగూడెం పర్యటనకు వచ్చారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అక్కడి నుంచి నిర్మాణ దశలో ఉన్న కొత్త గ్రంథాలయాన్ని సందర్శించారు. అనంతరం గ్రంథాలయంలో ఉన్న అభ్యర్థులతో అక్కడ ఉన్న ఇబ్బందులపై ఆరా తీశారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే గ్రంథాలయాల నవీనీకరణ చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని లైబ్రరీలను డిజిటల్ లైబ్రరీగా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊకంటి గోపాలరావు, నాగ సీతారాములు, వారాహి అకాడమీ డైరెక్టర్ సురేష్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు లాల్‌సింగ్, వేణు, రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు రెండు నెలలు వేతనాలు వెంటనే అందించాలి



*రుద్రంపూర్, మే 22 - ప్రభాతవార్త:* సింగరేణి వ్యాప్తంగా కేసీఎస్ అనే కంపెనీలో తాడ్వాటి షాంపూలర్సుగా పనిచేస్తున్నారు. రెండు నెలలుగా వారికి జీతభత్యాలు అందడం లేదు. ఈ విషయమై క్వాలిటీ జీఎం, క్వాలిటీ సీజీఎం, క్వాలిటీ ఎస్‌వోటు జీఎంలకు వినతి పత్రం సమర్పించారు. వారు సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొగిలిపాక రవి, రమేష్, శ్యాం, నవీన్,హరిలాల్, దేవేందర్, రవిచంద్ర,వినోద్, వీరస్వామిలు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాను రద్దు చేసే ఆలోచన విరమించుకోవాలి: కామేష్



*కొత్తగూడెం అర్బన్, మే 22 - ప్రభాతవార్త:* పాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన జిల్లాను రద్దు చేసే ఆలోచన విరమించుకోవాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రద్దు చేస్తే ప్రజా ఉద్యమం చేపడతామని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పాలన సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాలను కేసీఆర్ పై ఉన్న కోపంతో రేవంత్‌రెడ్డి కొత్త జిల్లాలను రద్దు చేస్తానని కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రజలను ఆందోళనకు గురి చేయడం సరికాదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పుట్టిన కొత్తగూడెం కేంద్రంగా ఏర్పాటైన జిల్లాను రద్దు చేసి ప్రజల ఆర్థిక వనరుల మీద దెబ్బ కొడతామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, వంగా రవిశంకర్, సందెల సందీప్, తాటిపాముల హరికృష్ణ పాల్గొన్నారు.

## మల్లన్న గెలుపు కోసం ప్రచారం



*రుద్రంపూర్, మే 22 - ప్రభాతవార్త:* ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో బుధవారం ప్రచారం చేశారు. నల్గొండ, వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు, ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని, మిత్రపక్షాలు బలపర్చిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరారు. జీఎం కార్యాలయంలోని పట్టభద్రులను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, గౌస్, భీముడు, సంగారావు సాగర్, కుమారస్వామి, ఎండీ సత్తార్‌పాషా, చిలక రాజయ్య, విప్లవరెడ్డి, వల్లాల శంకర్, లక్ష్మణరావు, మల్లికార్జున్, శ్రీనివాస్, గుత్తుల రవి, నాగ మోహన్, దేవేందర్, గోవర్ధన్, శంకర్, హరీష్, రమేష్, శివ, పాషా, రమేష్‌లు పాల్గొన్నారు.

## మల్లన్నకు మద్దతుగా సీపీఐ ప్రచారం

*కొత్తగూడెం టౌన్, మే 22 - ప్రభాతవార్త:*



పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ ం సీపీఐ పట్టణ నాయకుడు, సీపీఐ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయాల్లో ఓటర్లను కలిసి తీన్మార్ మల్లన్న సీరియల్ నంబర్ 2పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, గద్దడ నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, కోలపురి ధర్మరాజు, బోయిన విజయ్‌కుమార్, పోలోజు సత్యనారాయణ చారీ, సీపీఐ నాయకులు మాచర్ల శ్రీను, నేరెళ్ల రమేష్, యూసుఫ్, పిడుగు శ్రీను, దుర్గ, రాము, పవన్‌లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మెచ్చ



**చంద్రుగొండ, మే 22 - ప్రభాతవార్త:**
ఇటీవల విద్యుత్ షాక్‌తో దగ్ధమైన ఇంటిని మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు సందర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు. బుధవారం తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్‌నగర్ గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో ఇల్లు దగ్ధమైన విషయాన్ని తెలుసుకున్న ఆయన మహ్మద్‌నగర్‌కు వెళ్లి కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. అగ్ని బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేసి అన్ని విధాలుగా అండగా ఉంటాననే భరోసా ఇచ్చారు. తహసీల్దార్‌కు ఫోన్ చేసి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని తక్షణమే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆంధ్రప్రభ రిపోర్టర్ తల్లికనకదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కోటాచారీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంగళవారం మృతి చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాబీర్‌హుస్సేన్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రావికంపాడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన రంగిశెట్టి భద్రం (50) ఇంటికి వెళ్లి భద్రం చిత్రపటానికి పూలమాలలు వేసి పరామర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దారా వెంకటేశ్వరరావు, మేడా మోహన్‌రావు, సత్యనా రాయణ, నరుకుళ్ల వాసు, చాపలమడుగు రామరాజు, అప్పాజీ, గాదె లింగయ్య, సూర వెంకటేశ్వర్లు, కొండా, అంచ కృష్ణ, అంజనరావు, చిన్నం రామకృష్ణ, బీరకాయల వెంకటేశ్వర్లు, మల్లేష్, ప్రవీణ్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దమ్మతల్లి ఆలయంలో ఛండీహోమం



**పాల్వంచ రూరల్, మే 22 - ప్రభాతవార్త:**
మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం ఛండీహోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో సుదర్శన ఒక ప్రకటనలో తెలిపారు. చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలు కలగజేస్తాయని, ఆర్థిక బాధలు తొలగి సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెప్తున్నాయి. ఈ ఛండీహోమంలో పాల్గొనే భక్తులు ముందుగా కానీ అదేరోజు కానీ రూ.2516 చెల్లించి టికెట్ పొంది మీ గోత్రనామములు నమోదు చేసుకోవాలని, ఛండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయడం జరుగుతుందని పూర్తి వివరాలకు 9866923261, 6303408458 నంబర్లకు సంప్రదించాలని కోరారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్న విజయాన్ని కాంక్షిసూ కొత్వాల ప్రచారం



**పాల్వంచ, మే 22 - ప్రభాతవార్త:**
గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిత్రపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో కాంగ్రెస్ మిత్రపక్షాలు నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. బుధవారం పాల్వంచలోని విద్యుత్ కేంద్ర కార్యాలయం, పురపాలక సంఘం కార్యాలయం, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లలో ఉద్యోగులను కలుపుకొని తీన్మార్ మల్లన్నకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, ఎల్‌డీఎం బద్ది కిషోర్, దొప్పలపూడి సురేష్‌బాబు, కాల్వ భాస్కర్, చింతా నాగరాజు, తుమ్మల శివారెడ్డి, శిరసాని రమణ, దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారీ, బత్తుల వెంకటేశ్వరరావు, పాబోలు నాగేశ్వరరావు, పూసల రమేష్, హరి, నల్లమల్ల సత్యం, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, చాంద్‌పాషా, ముసుర్యకిరణ్, మల్లికార్జున్, మధు, భూక్యా గిరిప్రసాద్, ఖాజామియా, రెహమాన్, కాపా శ్రీను, పెంకి శ్రీను, మస్నా శ్రీను, పేటేటి నరేష్, షఫీ, గండు భరత్‌లు పాల్గొన్నారు.

## కిన్నెరసాని కోచింగ్ క్యాంపును పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్



**పాల్వంచ రూరల్, మే 22 - ప్రభాతవార్త:**
కిన్నెరసాని క్రీడా పాఠశాలలో జరుగుతున్న గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంపును ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ సందర్శించారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు, బూట్లు అందించారు. క్రీడల



అధికారి బొల్లి గోపాలరావు, వీఎస్‌వో కొమరం వెంకట నారాయణ, క్రీడా పాఠశాల హెచ్ఎంలు చందు, కోచ్‌లు వెంకటేశ్వర్లు, రామారావు, పి.రాం ఆబు, నివాసు, ప్రసాద్, నాగేశ్వరరావు, రవి, మారప్ప, బాబురావు, నాగరాజు, దివ్య, బాపనమ్మ, నాగమణి, ఎం.రాంబాబు పాల్గొన్నారు.

# రైతులను బెంబేలెత్తిస్తున్న కల్తీ నకిలీ విత్తనాలు...

### - రబీ సీజన్‌లో నష్టపోయిన అన్నదాతలు- జిల్లా అధికారుల దృష్టికి వచ్చిన సమస్య
### - ఖరీఫ్‌లోనైనా నకిలీని అరికడతారా.?- డీఏవోను కలిసిన సేవాలాల్ సేన నాయకులు

**కొత్తగూడెం అర్బన్, ప్రభాతవార్త:**
పాల్వంచ మండలంలోని కోడిపుంజులవాగు గ్రామ రైతులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ గోడును వినిపించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... సరైన అవగాహన లేకపోయినా కమీషన్లపై ఆశతో కొందరు విత్తన వ్యాపారులు, ఏజెంట్లు రైతులకు నాసిరకం విత్తనాలు అంటగడుతున్నారు. దీంతో శ్రమకు తగిన ఫలితం రాక రైతులు నష్టపోతున్నారు. ఈ తరహా ఘటనలు గత వారం రోజులుగా జిల్లాలో వెలుగుచూస్తున్నాయి. రైతులను కల్తీ విత్తనాలు పట్టి పీడిస్తున్నాయని, రబీ సీజన్‌లో నష్టపోయిన అన్నదాతలు జిల్లా అధికారుల దృష్టికి వచ్చినా అరికట్టడంలో ఎందుకు ఆలసత్వం వహిస్తున్నారో అంటూ రైతులు ఆనుమానం వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి తక్కువగా రావడంతో నష్టపోయిన రైతులు సదరు విత్తనాల వ్యాపారి వద్దకు వెళ్లి తమకు జరిగిన నష్టాన్ని వివరించారు. దీంతో ఆయన విత్తనాల కంపెనీతో మాట్లాడి నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చాడని,



ఎన్నికలు ముగిసిన తర్వాత రైతులు పరిహారం సంగతేంటని అడిగితే నేను చేసేదేమీ లేదు... న్యాయం జరగాలంటే కోర్టుకు వెళ్లండి అంఊట ఉచిత సలహా ఇస్తున్నాడని, తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయాధికారి బాబురావు మాట్లాడుతూ... విత్తనాలు విక్రయించిన శ్రీరామా సీడ్స్, శ్రీలక్ష్మీప్రసన్న సీడ్స్ షాపుల యజమానులకు షోకాజ్ నోటీసులు అందించామని చెప్పారు. కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించామని, వారి నుంచి నివేదిక అడుగగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు భద్రు నాయక్, మోతీలాల్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

# ‘వార్తా’ కథనానికి స్పందించిన అధికారులు...

### - తొలగించిన చెత్తాచెదారం, వ్యర్థాలు

**కొత్తగూడెం అర్బన్, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన కొత్తగూడెం జాతీయ రహదారి పక్కన ఉన్న శ్మశాన వాటికకు వెళ్లే దారి డంపింగ్ యార్డులా మారిందని, దుర్వాసన వెదజల్లుతోందని, తొలగించే నాథుడే లేడా అంటూ ‘వార్తా’ దినపత్రికలో బుధవారం ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. వెంటనే అధికారులు శ్మశాన వాటిక వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. జంతు వ్యర్థాలు, దుర్వాసన వస్తున్న వాటిని తొలగించి శుభ్రం చేశారు. మున్సిపల్ అధికారులు స్పందించి చెత్తను శుభ్రం చేసినందుకు మున్సిపల్ అధికారులకు తాండ్ర నాగబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎదురీదుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి

## "పల్లా" నిర్ణయంతో అష్ట కష్టాలు



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

అన్నా... బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల మీటింగ్ ఉంది "రా" అన్నా...మళ్ళొస్తా అన్న మీటింగ్ పారంభమైంది. రండి పోదాం. వస్తున్న పద... పట్టభద్రులు మీటింగ్‌లకు రావడం లేదన్న... ముందు హాల్‌లో కుర్చీలు నింపండి ఇది బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం తీరు....ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆ పార్టీకి చెందిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జిల్లాలో ఎన్నికల ప్రచారాన్ని తన భుజ స్కందలపై వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరంగల్,నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డికి ఆ పార్టీ ముఖ్యనేతలు ముఖం చాటేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం లోక్‌సభ ఎన్నిక ముగియడంతో పూర్తిస్థాయిలో ఆ పార్టీ నాయకులు దృష్టి సారించలేకపోతున్నారు. మొక్కుబడిగా కార్యక్రమాలు నిర్వహిస్తూ కాలం వెళ్ళదిస్తున్నారు. ప్రధానంగా ఈ పట్టభద్రుల నియోజకవర్గం 12 జిల్లాల పరిధిలో 34 నియోజకవర్గాల్లో విస్తరించి ఉంది. పూర్వ ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పరిధిలో పట్టభద్రుల శాసన మండలి ఏర్పాటయ్యింది. 12 జిల్లాల పరిధిలో 46,18,06 మంది పట్టభద్రుల తమ ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఈ 12 జిల్లాల పరిధిలో మొత్తం 34శాసనసభ స్థానాలు ఉండగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో 30స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఎన్నికల అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కండియం శ్రీహరిలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక బిఆర్ఎస్ నుంచి మిగిలింది జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి మాత్రమే. ఆసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చటికిలబడి కోలుకోలేని స్థితికి చేరింది. ప్రధానంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 ఆసెంబ్లీ స్థానాలకు గాను ఒకటి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 ఆసెంబ్లీ స్థానాలకు గాను ఒకటి ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 స్థానాలకు గాను బిఆర్ఎస్ రెండు సీట్లు మాత్రమే గెలుపొందింది. దీంతో ఈ మూడు ఉమ్మడి జిల్లాలోని పరిధిలోని 12 జిల్లాలో గత కీలకమైన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ దిగువ స్థాయికి వెళ్లి పనిచేసే నాథుడు కరువయ్యారు. రెండు, మూడు రోజులుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పర్యటన సాగిస్తున్నప్పటికి ఓటర్ల నుంచి ఆశించినంత స్పందన కనిపించడం లేదు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలకు పట్టభద్రులు కనిపించకపో వడంతో ఇంజనీరింగ్, డిగ్రీ, బీఈడి, పీజి కాలేజ్‌ల యాజమాన్యాలతో మాట్లాడి స్టూడెంట్స్‌తో సభ ప్రాంగణాన్ని నింపి చేతులు దులిపేసుకుంటున్నారు.

**- రాకేష్‌రెడ్డి ఎన్నిక వివాదస్పదం -**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక వివాదస్పదంగా మారింది. బీజేపి పార్టీ అధికార ప్రతినిధిగా పనిచేస్తున్న ఏనుగు రాకేష్‌రెడ్డిని ఆగమేఘాల మీద బీఆర్ఎస్‌లో చేర్చుకుని అదిష్టానం అభ్యర్థిగా ప్రకటించింది. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి కేసీఆర్‌తో మంతనాలు నడిపి చేర్చుకున్నారని బహిరంగంగానే ఆ పార్టీ కార్యకర్తలు విమర్శిస్తున్నారు. పల్లా రాజేశ్వరరెడ్డి తీసుకున్న నిర్ణయం వల్ల మొదటి నుంచి జెండాలు మోసిన బిఆర్ఎస్ నాయకులకు అన్యాయం జరిగిందని బహిరంగంగానే బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. 12 జిల్లాలోని బిఆర్ఎస్ కార్యకర్తలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి వైఖరిని తూర్పార బడుతున్నారు. ఇటీవల జరిగిన ఆసెంబ్లీ ఎన్నికలో ఇలాంటి నేతలు పార్టీపై పెత్తనం చేయడం వల్ల, బీఆర్ఎస్ ఓటమి పాలయ్యిందని ధ్వజమెత్తుతున్నారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి నిస్తేజంలోకి వెళ్లిపోయారు.



**జిల్లాల వారిగా ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి**

| జిల్లా పేరు | పురుషులు | మహిళలు | థర్డ్ జెండర్ | మొత్తం |
|---|---|---|---|---|
| కొత్తగూడెం | 22486 | 17412 | 0 | 39898 |
| ఖమ్మం | 50517 | 33085 | 4 | 83606 |
| నల్గొండ | 51370 | 29189 | 0 | 80559 |
| సూర్యపేట | 34043 | 17250 | 0 | 51293 |
| యాద్రాద్రి భువనగిరి | 20740 | 13186 | 0 | 33926 |
| భూపాలపల్లి | 7956 | 4504 | 0 | 12460 |
| ములుగు | 6558 | 3679 | 0 | 10237 |
| మహబూబాబాద్ | 22842 | 11817 | 0 | 34759 |
| వరంగల్ | 26907 | 16687 | 0 | 43594 |
| హనుమకొండ | 25608 | 17875 | 0 | 43483 |
| జనగామ | 14862 | 8457 | 1 | 23329 |
| సిద్ధిపేట | 3118 | 1553 | 0 | 4671 |
| **మొత్తం** | **2,87,007** | **1,74,784** | **5** | **4,61,806** |

# కత్రన్‌గట్ట బూటకపు ఎన్‌కౌంటర్‌ను ఖండించండి

## -మావోయిస్టు నేత శ్రీనివాస్

**భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి :**

కత్రన్‌గట్ట బూటకపు ఎన్‌కౌంటర్‌ను ఖండించండి, గడ్చిరోలిలో విప్లవోద్యమంలో అసువులు ధారపోసిన యువ విప్లవకారులు కామ్రేడ్స్ వాసు, కమల, రేష్మా త్యాగాలను ఎత్తిపట్టండి అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) దండకారణ్యం పశ్చిం సబ్‌జోనల్ బ్యూరో, గడ్చిరోలి అధికార ప్రతినిధి శ్రీనివాస్ బుధవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. అదేవిధంగా ప్రకటనలో ఈ విధంగా పేర్కొని ఉంది ...

ఒకవైపు ఛత్తీస్‌ఘడ్, మరోవైపు మహరాష్ట్రలలో పోలీసులు విచ్చలవిడిగా ప్రజలను కాల్చి చంపుతున్నారని, గత ఐదు దశాబ్దాలకు పైగా ఈ ప్రాంతంలో కొనసాగుతున్న దండకారణ్య విప్లవోద్యమాన్ని తుదముట్టించే దుష్ట సంకల్పంతో పోలీసులు గల 5 మాసాలుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఒక ప్రత్యేక క్యాంపెయిన్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా పోలీసులు ఛత్తీస్‌ఘడ్‌లో నరసంహారాలు కొనసాగిస్తున్నారని, మహరాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసులు విప్లవకారులను పట్టుకుని కాల్చి చంపుతున్నారని, ఈ అన్ని రకాల హత్యలను, మానవ సంహారాన్ని ఖండించాల్సిందిగా, వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిందిగా ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు మా పార్టీ పశ్చిం సబ్ జోనల్ బ్యూరో, గడ్చిరోలీ దండకారణ్యం విజ్ఞప్తి చేస్తోందని పేర్కొన్నారు. గడ్చిరోలీ జిల్లా భామ్రాఘడ్ తాలూకా కత్రన్‌గట్టలో స్థానిక దళ కమాండర్, డివిజనల్ కమిటీ మెంబర్, డివిజనల్ కమాండర్ ఇన్ ఛీఫ్ కామ్రేడ్ వాసు అలియాస్ సతీష్ కొర్చాతో పాటు కామ్రేడ్‌లు కమల పుల్సురీ, రేష్మా మడ్కాంలను సజీవంగా పట్టుకుని పోలీసులు కాల్చి చంపారని ఆరోపించారు. పెరిమలీ దళం తుడిచిపెట్టుకుపోయిందని, ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌ను మా పార్టీ తీవ్రంగా ఖండిస్తూ వీటికి వ్యతిరేకంగా మే 30న ప్రజలు ముందుకు రావాల్సిందిగా పిలుపునిచ్చారు. కాకూర్ - టేకుమెట్ట అడవిలో పోలీసుల కాల్పులలో అసువులు బాసిన మా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పాటు గ్రీమణుల సంస్మరణలతో ఆ రోజు పాటించే సంతాప దినంతో పాటు కత్రన్ గట్ట హత్యలను ఖండించాల్సిందిగా కోరారు. గడ్చిరోలీ జిల్లా పోలీసులు మే 13న కత్రన్‌గట్టలో ముగ్గురిని బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపారని, మార్చి 19న అహెరీ తాలూకా లింగంపెల్లిలో నమ్మక ద్రోహి చేసిన ద్రోహంతో నలుగురు కామ్రేడ్స్‌ను పోలీసులు సజీవంగా పట్టుకోగలిగారిన, వారిని బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపారని ఆరోపించారు. మరోవైపు సరిహద్దులలోని నారాయణపూర్ జిల్లా కాకూర్ - టేకమెట్ట అడవిలో తమ సంప్రదాయ పండుగ జరుపుకోడానికి స్త్రీ, పురుషులు చేరుకోగా నలుగురు ఆదివాసీ యువకులను వారి మేందు చంపారని, ఇదే రోజు సాయంత్రం ఇదే ప్రాంతంలో ఆరుగురు పార్టీ, పీఎల్‌జీప కామ్రేడ్స్‌ను కాల్చి చంపారని, మే 10న బీజాపూర్ జిల్లా పిడియా అడవిలో తునికాకు సేకరించుకునే 12 మంది గ్రామస్తులను వేలాది కమాండో -పోలీసు బలగాలు చుట్టుముట్టి చంపారని, అడవుల్లో ఆదివాసీ ప్రజలను కాల్చి చంపుతూ వారి శవాల పక్కన బర్మార్లు, విస్పోటక పదార్థాలు, విప్లవ సాహిత్యం చేర్చి తాము జరిపిన హత్యలకు సాధికారత కోసం వారిని తలలకు వేలలు ప్రకటితమైన మావోయిస్టులుగా కట్టుకథలు అల్లుతూ పోలీసులు అధికారిక ప్రకటనలు జారీ చేస్తున్నారని ఆరోపించారు. కాశ్మీర్‌ను మరిపించే తరహాలో అడవులలో ఎప్పటికప్పుడు నూతన పోలీసు క్యాంపులను నెలకొల్పుతూ ఖాకీమయం చేస్తున్నారని, ఈ చట్టవ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ఖండించాల్సిందిగా, మానవ సంహారాన్ని నిలిపివేయడానికి ఉద్యమించాల్సిందిగా ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, హక్కుల కార్యకర్తలకు, వకీళ్ళకు, రచయితలకు, కళాకారులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, మేధావులకు ముఖ్యంగా ఆదివాసీ ప్రజా సంఘాలకు, ఆదివాసీ శ్రేయోభిలాషులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నామని ఆ లేఖలో పేర్కొని ఉంది.



మావోలు విడుదల చేసిన లేఖ

# నకిలి విత్తనాల నిరోదానికి నిఘా

## పోలీస్ కమీషనర్ సునీల్ దత్

**క్రైం, ఖమ్మం,మే 22,ప్రభాతవార్త:**

రానున్న వ్యవసాయ ఖరీప్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని సన్నచిన్నకారు రైతులు బ్రాండెడ్ కల్గిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి తద్వారా ఆయా డీలర్ల వద్ద రశీదులు పొంది జాగ్రత్తలు పాటించాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ సూచించారు. ఈ మేరకు బుధవారం నకిలి విత్తనాల కట్టడికి 21 జాయింట్ టాస్క్‌ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణపై సమీక్షించారు. నకిలీ విత్తనాల విక్రయాల్లో తరుచూ కేసులు నమోదైతే పిడియాక్ట్ అమలు చేయడం జరుగుతుందని వివరించారు. దుకాణాల్లో ఏజెంట్లు, మద్యవర్తుల ముసుగులో కల్తి విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో విత్తనాలు విక్రయించే డీలర్లు, లైసెన్సు లేకుండా వ్యాపారం చేసిన యడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సున్నితంగా హెచ్చరికలు జారీ చేశారు. గుర్తింపుపొందిన విత్తన దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాల్సిన అవశ్యకతను వివరిస్తూ ఏ ప్రాంతాల్లో విత్తనాలు ఆయా కంపెనీల పేరుతో కొనుగోలు చేయాలని బిల్లులు లేకుండా విడివిడిగా విత్తనాలు విక్రయించడం చట్టవిరుద్ధమన్నారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు జిల్లా పరిధిలోని విత్తన ఎరువుల దుకాణాలు గోదాముల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంలో సహకరించాలన్నారు. నకిలీ విత్తనాల సమస్యలను నియంత్రించేందుకు రాష్ట్రాల సరిహద్దుల నుంచి జిల్లాలకు రాకుండా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని సమాచార వ్యవస్థను కూడా పటిష్టం చేశామన్నారు. దీనికి తోడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నందర్భాల చేయడంలో పోలీస్ శాఖ నిర్దిష్టంగా నియమితులైన ఏరియాలో విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి దుకాణ దారుల నుంచి రశీదు పొందాలని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడానికి వ్యవసాయశాఖ పోలీస్‌శాఖ సమన్వయంతో ముందుకువెళ్లుతుందన్నారు. ఖమ్మం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలు నిఘా నీడలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు.



# కాక రేపుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు...!!


**ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకం**

**మల్లన్నపై కేటీఆర్ ఘాటు విమర్శలు**

**ముందస్తు వ్యూహంతో బరిలో మల్లన్న**

**బీఆర్ఎస్ అభ్యర్థికి వర్గాల బెడద...!**

**ఈనెల 25తో ముగియనున్న ప్రచారం**



**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. సాధారణ ఎన్నికల్లో మాదిరిగా సాగుతున్న ప్రచారం కాకరేపుతోంది. 52మంది అభ్యర్దులు రంగంలో ఉన్న ప్రధాన పోటీ ముగ్గురు మద్యనే ఉంటుంది. బిఆర్ఎస్ అభ్యర్దులే రెండు సార్లు గెలిచారు.కానీ ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధిస్తారని పరిశీలకులు అంటున్నారు. మల్లన్న బ్లాక్ మెయిలర్, జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తి అంటూ కేటిఆర్ చేసిన ఘాటు విమర్శలు హీట్ పుట్టిస్తున్నాయి. గతంలో గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి పట్టభద్రుల కోసం ఏమి చేయలేదని విమర్శ ఉంది. ప్రస్తుతం ఆ పార్టీ ముఖ్య నేతల్లో అసంతృప్తి ఉందనే ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా అత్యధిక ఓట్లు దాదాపు 1,60,000కు పైగా ఓట్లు ఉన్న వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ నేతల మద్య విభేదాలు పొడచూపాయి. ఈ పరిస్థితులు మల్లన్నకు కలిసి వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్‌లోని ముఖ్యనేతలుగా మల్లన్నకు బాసటగా నిలవడం కూడా ఆయనకు కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు...**

ఈనెల 27వ తేదిన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రధాన పార్టీలయిన కాంగ్రెసన బీఆర్ఎస్ బిజేపి హోరి తలపడుతున్నాయి. ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 4లక్షల 60వేల ఓట్లు ఉన్నాయి. వాటిలో అత్యధికంగా వరంగల్ జిల్లాలో 160000 ఓట్లు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో ఇటీవల జరిగిన ఆసెంబ్లీ స్థానంలో తొమ్మిదింటిలో కాంగ్రెస్ దాని మిత్రపక్షమైన సిపిఐ విజయం సాధించింది. టిఆర్ఎస్ తరుపున భద్రాచలం నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కూడా కాంగ్రెస్లో చేరడంతో ఖమ్మం ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కంచుకోటగా మారింది. ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సిపిఐ, సిపిఎంతో పాటుగా మరికొన్ని కమ్యూనిస్టు, ఆమ్ ఆద్మీ పార్టీలకు చెందిన ఓటర్లు మద్దతునిస్తున్నారు. ఇదిలా ఉంటే తీన్మార్ మల్లన్న గత ఎమ్మెల్సీ ఎన్నికల్లోను స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి తనదైన శైలిలో ఓటర్లను భారీగా ప్రభావితం చేయడం ద్వారా రెండవ స్థానంలో నిలిచారు. ఆయనపై అప్పట్లో విజయం సాధించిన బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలిచిన తర్వాత పట్టభద్రుల పక్షాన ఏ రకమైన వాదనను శాసనమండలిలో వినిపించలేదని విమర్శలున్నాయి. అదే విధంగా ఎన్నికల సందర్భంలో తప్ప మిగిలిన సందర్భంలోనూ ఆయన జిల్లాలోని ప్రజలతో మమేకమైన సందర్భాలు లేవనే విమర్శలు కూడా ఉన్నాయి. రాజేశ్వర్‌రెడ్డి పట్ల పట్టభద్రుల్లో అసంతృప్తి ఉండడం ఒక ఎత్తు అయితే, ప్రస్తుతం బిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలో నిలిచిన రాకేష్‌రెడ్డి అభ్యర్థిత్వం పట్ల కూడా ఆ పార్టీలోని కొంతమంది ముఖ్య నాయకులకు అసంతృప్తి ఉందనే ప్రచారం జరుగుతోంది. మొన్నటి ఆసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన అనేక మంది అభ్యర్థులతో పాటు బిఆర్ఎస్ పార్టీ కోసం ఎంతో కష్టపడిన నాయకులు అనేక మంది ఉన్నప్పటికి ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపి నుంచి కొత్తగా వచ్చిన నాయకుడికి ఇవ్వడం పట్ల ఆయా నేతల్లో అసంతృప్తి ఉంది. కాకతీయ యూనివర్శిటీతో పాటు అత్యధిక ఓట్లు కలిగిన వరంగల్ జిల్లా పరిధిలోని ముఖ్య నేతలు ఆయన ప్రచారంలో పాల్గొనకుండా దూరంగా ఉన్నారని విమర్శలు కూడా ఉన్నాయి. ఇదిలా ఉంటే కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఓటర్ల ఎన్రోల్మెంట్‌తో సహా ముందస్తు వ్యూహంతో ఎన్నికల బరిలో నిలిచారనే అభిప్రాయాలు పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. అదే సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మంత్రులు, శాసనసభ్యులు అందరిని మల్లన్న కలుసుకొని తనకు అండగా నిలిచే విధంగా చేసుకోగలిగారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థి పక్షాన ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గట్టిగా నిలబడి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఖమ్మంలో కేటిఆర్ తీన్మార్ మల్లన్నపై చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో కాక పుట్టించాయి. మల్లన్న బ్లాక్‌మెయిలర్ అని, ఆయన జైలుకు పోయి వచ్చిన వ్యక్తి, అలాంటి వాడికి ఓటు వేయవద్దని, విద్యావంతుడు గోల్డ్ మెడలిస్ట్ అయిన తమ పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి ఓట్లు వేయాలని చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఖమ్మం జిల్లాకు చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌రావు ఆ పార్టీ ఎమ్మెల్సీ విజయం కోసం విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇదిలా ఉంటే తీన్మార్ మల్లన్నను పోటీ నుంచి తప్పించాలని కోరుతూ ఎమ్మెల్సీ బరిలో స్వతంత్ర్య అభర్ధిగా నిలబడిన ఒక వ్యక్తి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగటం కూడా చర్చనీయాంశమైంది. ఇక బీజేపి అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి రంగంలో నిలవడంతో ఆ పార్టీలోని కొందరు ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిచ్చినప్పటికి ఈటెల రాజేందర్ వంటి నాయకులు ఆయన విజయం కోసం గట్టిగానే ప్రచారం చేస్తున్నారు. రాజేందర్ కూడా ఖమ్మం జిల్లాలో విస్తృతంగా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పక్షాన జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సహా, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గట్టిగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వరుసగా పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ వారు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం ఈ నెల 25తో ముగియనుంది.మొన్నటి ఆసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘోర పరాజయాన్ని చవిచూసిన గులాబీ పార్టీ తమకు సిట్టింగ్ స్థానమైన ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకునేందుకు గట్టిగా ప్రయత్నిస్తుండగా గడిచిన రెండు పర్యాయాలు ఎమ్మెల్సీ స్థానాన్ని టిఆర్ఎస్ కైవసం చేసుకోగా, ఈ సారైనా తమ పార్టీకి దక్కే విధంగా







కాంగ్రెస్ పార్టీ పట్టుదలతో పనిచేస్తోంది. ఈ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ స్థానం ప్రతిష్టాత్మకంగా మారడంతో సాధారణ ఎన్నికల్లో మాదిరగా పరస్పర ఆరోపణలు విమర్శలతో రెండు పార్టీలు కాక రేపుతున్నాయి. ఇక బీజేపి కూడా తమ అభ్యర్థి గెలుపు కోసం శక్తి మేరకు ప్రయత్నిస్తోంది. హోరాహోరిగా జరగనున్న ఈ ఎన్నికల్లో అంతిమంగా ఎవరు విజయం సాధిస్తారో వేచి చూడాల్సిందే.




## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలుకు చర్యలు తీసుకోవాలి

**-పినపాక ఎమ్మెల్యే పాయంకు ఐఎన్‌టీయూసీ నాయకులు వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ-2లో వాషింగ్ ప్లాంట్ సిల్ట్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలుతోపాటు వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు, గట్టయ్యయదవ్, సూరబాక రాములు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.కోటేశ్వరరావు, గణేష్‌రెడ్డి, తరుణ్‌రెడ్డి, కార్మికులు శంకర్, ముత్తయ్య, ముంతాజ్‌బేగం, సమ్మక్క, రమణ, రాణి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(ఎస్టేట్స్) బి.వెంకటయ్య

మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో జీఎం (ఎస్టేట్స్) బి.వెంకటయ్య బుధవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు ఓసీని సందర్శించి వ్యూ ఫాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తిని, క్వారీని పరిశీలించారు. మణుగూరు ఓసీ విస్తరణకు అవసరమైన 58.51 హెక్టార్ల ఫారెస్టు ల్యాండ్, 329 హెక్టార్ల రెవెన్యూ ల్యాండ్ అనుమతుల గురించి ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్‌తో చర్చించారు. అనంతరం మణుగూరు ఓసీ పునరావాస ప్రాంతమైన కొత్తకొండాపురం గ్రామాన్ని సందర్శించి అక్కడ సింగరేణి సంస్థ యాజమాన్యం ఏర్పాటు చేసిన రోడ్లు, డ్రైనేజీలు, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో సమావేశమై డైరెక్టర్ ఆఫ్ మైన్స్ జియాలజీ నుండి మణుగూరు ఏరియాలో అన్ని ఓసీలకు ఒక్కటే లీజు తీసుకునేందుకు అవకాశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్, కార్పోరేట్ ఎస్టేట్ అధికారి సురేష్, శ్రీనివాస్, బాబుల్‌రాజ్, శైలేందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :



మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో మడకం సాయికుమార్, లిఖిత దంపతుల కూతురు చిన్నారి కల్నీషా(3) కారులో ఊపిరాడక మృతిచెందిన విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపును ఏ శక్తి ఆపలేదు

**-పినపాక ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపును ఏ శక్తి ఆపలేదని పట్టభద్రులందరూ మల్లన్న వైపే ఉన్నారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న జరగనున్న నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలువబోతున్నారని అన్నారు. అత్యధికంగా తీన్మార్ మల్లన్నకు ఓట్లు పడేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడాలని అన్నారు. అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ గతంలో తనకు ఎలాగైతే అండగా నిలిచారో ఇప్పుడు అదేవిధంగా నిలబడాలన్నారు. తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీడీపీ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, సరెడ్డిపుల్లారెడ్డి, బిక్కసాని నాగేశ్వరరావు, పీరినాకి నవీన్, చందా సంతోష్‌కుమార్, కాటిబోయిన నాగేశ్వరరావు, వాసిరెడ్డి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో జ్వరం సర్వే నిర్వహించాలి

**-మణుగూరు, అశ్వాపురం మండలాల్లో పర్యటించిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ జేవీఎల్ శిరీష**

మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :



ప్రతి గ్రామంలో డోర్ టూ డోర్ జ్వరం సర్వే నిర్వహించి జ్వర బాధితులు ఉంటే వారికి తక్షణమే చికిత్స ఇప్పించాలని జిల్లా వైద్య అధికారి జేవీఎల్ శిరీష అన్నారు. ఆమె బుధవారం మణుగూరు, అశ్వాపురం మండలాల్లో వలస ఆదివాసీ గిరిజన గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఉన్న వారి ఎంసీహెచ్, సర్వేసెస్ జ్వరాలు, ఇమ్యూనైజేషన్ గురించి తెలుసుకుని హెల్త్ ప్రోగ్రామ్‌లు 100 శాతం ఇంప్లిమెంటేషన్ చేయాలని వైద్య అధికారులకు సూచించారు. అనంతరం మణుగూరు ఏరియా ఆసుపత్రిని సందర్శించి జ్వరాల గురించి తెలుసుకున్నారు. సీ సెక్షన్ కాన్పులు 50 శాతం నుండి 30 శాతం వరకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పందన, ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ శివకుమార్, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :



మిషన్ భగీరథ ప్రాజెక్టులో మణుగూరు రథం గుట్ట వద్ద పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాల్సిన నాలుగు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గద్ద శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆయన బుధవారం మిషన్ భగీరథ ప్రాజెక్టు రథం గుట్ట వద్ద పని చేసే కార్మికులతో సమావేశం నిర్వహించారు. నాలుగు నెలల వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని అన్నారు. లేనిపక్షంలో సమ్మె చేసేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాయం నాగరాజు, సతీష్, ప్రభాకర్, విష్ణు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోరికి గురైన సామాగ్రి రికవరీ చేయాలి

**-జిల్లా వైద్య అధికారి డాక్టర్ శిరీషకు ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 22 :



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోరికి గురైన సామాగ్రిని రికవరీ చేయాలని, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం జిల్లా వైద్య అధికారి డాక్టర్ జేవీఎల్ శిరీషను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, లక్ష్మీ, శివరామకృష్ణ, నాగార్జున, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్దిని గెలిపించాలని ప్రచారం

అశ్వాపురం,మే22,ప్రభాతవార్త.



నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్ధి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంటు కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జ్ ఉప్పరి రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో మొండికుంట రామచంద్రాపురం అశ్వాపురం జగ్గారం అశ్వాపురం గొందిగూడెం తుమ్మలచెరువు వెంకటాపురం అమెర్దా పాములపల్లి అమ్మగారిపల్లి గ్రామాలలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలసి మొదటి ప్రాధాన్యత ఓటును ప్రేమేందర్‌రెడ్డికి వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి మండల ఇంచార్జ్ కల్లూరి రామారావు మండల ప్రధానకార్యదర్శి సున్నం సారయ్య ఉపాధ్యక్షుడు బండ్ల నాగేశ్వరరావు మండల కార్యదర్శి కోలా బాస్కర్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొల్లు లింగారెడ్డి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సోమ కృష్ణకుమారి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గోసుల రాములు మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మ సుధాకర్‌రెడ్డి పగడాల కృష్ణారెడ్డి జంగిలి వెంకటేశ్వర్లు కల్లూరి నర్సింహారావు తాటి చిరంజీవి బట్టా నర్సింహారావు చీమల లత మురికిపూడి భూమిక తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల సంఘం బిజెపి సంఘంగా మారింది

### వ్యవసాయ కార్మిక సంఘం

### ఆలిండియా కార్యదర్శి బోడ వెంకట్



బోనకల్, మే 22, ప్రభాతవార్త

భారత దేశంలో బిజెపి పరిపాలనలో ప్రజాస్వామ్యం, లౌకికతత్వం అమలుపై అనేక ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా కార్యదర్శి బోడ వెంకట్ అన్నారు. స్థానిక వీర తెలంగాణ సాయుధ పోరాట అమర వీరుల భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలకు బిజెపి పరిపాలనపై దేశవ్యాప్తంగా ప్రజల్లో మార్పు కనిపిస్తుందన్నారు. బీహార్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో బిజెపి మతతత్వ విధానాలు ప్రమాదకరంగా మారుతున్నాయని ఆ రాష్ట్రాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. బిజెపి ఓడిపోవడానికి అనేక అంశాలు కారణం కాబోతున్నాయన్నారు. ముస్లింలకు, మైనార్టీలకు తాము వ్యతిరేకం కాదంటూ ఇటీవల కాలంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పదేపదే మాట్లాడుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం పది ఏండ్ల పాలనలో పెట్టుబడిదారులు, కార్పొరేట్లు పెద్ద సంఖ్యలో అభివృద్ధి చెందారన్నారు. కానీ సామాన్యులు మరింత సామాన్యులుగా మారిపోయారన్నారు. బిజెపి పాలనలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, మరోసారి అధికారంలోకి వస్తే ఆర్థిక సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపిని ఓడించడమంటే కార్పొరేట్ శక్తులను ఓడించడమేనన్నారు.

బిజెపి న్యాయవ్యవస్థలను కూడా ప్రభావితం చేస్తుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం బిజెపి ఎన్నికల సంఘంగా మారిపోయిందని అన్నారు. ప్రధాన మంత్రి మోడీ దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మతతత్వం, కులతత్వం ఆధారంగా మాట్లాడుతున్నా ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వడం గొప్ప తీర్పు అన్నారు. ఎలక్షన్స్ బాండ్స్ నేరమని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చి న్యాయ వ్యవస్థలపై ఒకరకంగా గౌరవాన్ని పెంచిందన్నారు. న్యూస్‌క్లిక్ ఎడిటర్‌ను కూడా అరెస్ట్ చేయడం నేరమని వెంటనే విడుదల చేయాలని ఆదేశించడం కూడా సుప్రీం తీర్పుల్లో ఒక ప్రధానమైనదన్నారు. గుజరాత్ నిందితులను హైకోర్టు విడుదల చేస్తే సుప్రీం కోర్టు మళ్లీ వారిని జైలుకు పంపిందన్నారు.

ప్రస్తుతం ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. శ్రామిక వర్గాలను సంఘటితం చేయాలని, ఉత్పత్తి రంగాల వర్గాలను ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, నాయకులు ఎర్రా శ్రీనివాసరావు, బంధం వెంకట రాజ్యం, వత్సవాయి జానకీ రాములు, తూము సుధాకర్, బంధం శ్రీనివాసరావు, పొన్నకంటి సంగయ్య, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, తన్నీరు కృష్ణార్జునరావు, కొండబోయిన నాగేశ్వరరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, గద్దల రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి హామీ నిలబెట్టుకోవాలి

## దిక్కుతోచని స్థితిలో నిరుద్యోగులు

### పివైఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్



రఘునాథపాలెం, మే 22,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రూప్-1, గ్రూప్-2 అభ్యర్థులకు అధికారాలకు వస్తే లక్ష 60వేల రూపాయల పరిహారం చెల్లిస్తామని చేసిన ప్రకటనకు తక్షణమే నిలబెట్టుకోవాలని పివైఎల్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్‌సింగ్ డిమాండ్ చేశారు. ర్యాంక తండా గ్రామంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయిన నిరుద్యోగులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారికి న్యాయంతో పాటు పరిహారం చెల్లిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన మాట తప్పకుండా అమలు చేయాలని కోరారు. పదేళ్ల నుండి నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగాలు రాక నిరుద్యోగ భృతి చెల్లించలేని పరిస్థితుల్లో ఉపాధి అవకాశాలు లేక కాయకష్టం చేసుకొని కూలి పనులవైపు యువత దృష్టి మళ్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు వల్ల గతంలో కొంతమంది యువతి యువకులు ఆత్మహత్య చేసుకున్నారని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ కట్టుబడి నిరుద్యోగ యువతి యువకులకు న్యాయం చేస్తారని వ్యక్తం చేశారు.

## విద్యార్థి సంఘాల ఉద్యమాలను అడ్డుకునేందుకు కుట్ర



ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త22:

విద్యార్థి సంఘాలు చేసే ఉద్యమాలను అణిచివేసేందుకు ఉద్యమకారులైన విద్యార్థి సంఘ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నరని దీన్ని నిరసిస్తుజేకే కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగ పిడీఎస్‌యు జిల్లా కోశాధికారి గణేస్ మాట్లాడుతూ, పునపల్లి కేసులోసంబంధంలేని వెంకటరెడ్డి పై తప్పుడు కేసులు పెడుతున్నరన్నారు. తక్షణమే ఇలాంటి చర్యలను ఉపసంహరిం చుకోవాలన్నారు. లేని పక్షంలో దశలవారి ఆందోళన కార్యక్రమాలు చెపడతామన్నరు. ఈ కార్యక్రమంలో సాయి, వంశీ, శశివర్ధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త22:

సింగరేణి సంస్థకు అత్యంత కీలకమైన శాఖల్లో బొగ్గు రవాణకు సంబంధించిన రైల్వే శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించటంలోఇటు సింగరేణి, అటు రైల్వే శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరని ఎన్డీ అనుబంధ రైల్వేకాంట్రాక్టు సంఘం నాయకుడు రఘు ఆరోపించారు. మట్లాడుతూ, గడిచి కొన్ని సంవత్సరాలుగా వేతనాలు పెరగలేదన్నారు. ని త్యవసరుకు ధరలు, రోజురోజుకు పెరిగిపోతున్న కార్మికుల వేతనాల విష యంలో ఒకసారి కూడా పెరగలేదన్నారు. ఇప్పటి వరకు యూనిఫామ్ ఇవ్వ లేదని, సీఎంపీఎఫ్ ఎంత కట్ చేస్తుంది, సీఎంపీఎఫ్ సంస్థ తిరిగి ఎంత చెలిస్తుంది తెలపటం లేదన్నారు. డ్యూటీకి గైరుహాజరు అయిన కార్మికుల నుంచి ఫెనాల్టీ పేరిట డబ్బులు వసూల్ చేస్తున్నట్లు ఆవేదన వ్యతకం చేశారు. ఈ సమస్యలపై దశలవారి అందోళనలు చేయనున్నట్లు తెలిపా రు. ఈసమావేశంలో యాకుబ్‌షావలి, యుకుబ్, రాంబాబు, ఆశోక్ పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్‌ను తనిఖీ చేసిన ఎలక్ట్రికల్ అధికారి శ్రీనివాస్



ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త22:

సింగరేణి అధ్వర్యంలో కొనసాగుతున్న 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కేంద్రాన్ని ప్రభుత్వ ఎలక్ట్రికల్ ప్రధాన అధికారి శ్రీనివాస్, స్థానికసింగరేణి జీఎం జాన్ ఆనంద్‌లు బుధవారం తనిఖీ చేసారుఈ సందర్భంగ సోలార్ ప్లాంట్ పనితీరు రోజువార పవర్ ఉత్పత్తి, వినియోగం వంటిఅంశాలను స్థానిక అధికారులను అడిగి తెలుసు కున్నారు. పనితీరు మరింత మెరుగుపడేందుకు చేపట్టాల్సిన అంశాలను వారికి వివరించారు. వారి వెంటకిషోర్ కుమార్, నరసింహారాజు, విజయశేకర్ బాబు, సోలార్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలు పున: ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు అందించాలి:కలెక్టర్

ఖమ్మం, మే 22, ప్రభాతవార్త:

పాఠశాలలు పున:ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు అందించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం, జలగం నగర్‌లోని మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని సందర్శించి ఏకరూప దుస్తుల తయారీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ గురుకులాలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏకరూప దుస్తుల అందజేతకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 248837మంది విద్యార్థులు ఉండగా, ఇందులో 115990 మంది బాలురు, 132857 మంది బాలికలు ఉన్నట్లు ఆయన అన్నారు. 1185 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులను గుర్తించి ఏక రూప దుస్తుల తయారీకి చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. విద్యార్థుల వారిగా కొలతలు తీసుకొని, మహిళా శక్తి కుట్టు కేంద్రాలకు తయారీకి అప్పజెప్పినట్లు ఆయన అన్నారు. జలగం నగర్, మహిళా కుట్టు మిషన్, బటన్ మిషన్‌లు సమకూర్చినట్లు ఆయన అన్నారు. మిషన్ల ఆపరేటింగ్ నేర్చుకొని, మరికొందరికి నేర్పాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు ఏకరూప దుస్తులు అందడంతో పాటు, స్వయం సహాయక సంఘాల వారికి ఉపాధి కల్పన జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సందర్శన సందర్భంగా కలెక్టర్ స్వయం సహాయక సంఘ సభ్యులతో మాట్లాడారు. సంఘ సభ్యులు మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకొనే విధంగా ప్రభుత్వం ఆసరా ఇస్తున్నదని అన్నారు. మహిళా సంఘాలకు ఏకరూప దుస్తులు ఆర్డర్ ఇవ్వడమే కాక, కటింగ్, కాజా, బటన్ మిషన్ల కొనుగోలుకు ప్రభుత్వం తోడ్పాటు ఇచ్చిందని ఇది ఎంతో సంతోషకరమని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఆర్థికంగా ఎదిగి, సమాజంలో గౌరవంగా జీవనం సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం ఎంపిడిఓ ఎస్. కుమార్, ఏపిఎం ఎం శ్రీనివాసరావు, సిసిబి మోహన్‌రావు, కె. శారద అధికారులు తదితరులు ఉన్నారు.



# తీన్మార్ మల్లన్న ను గెలిపించడం మన బాధ్యత: జారె

దమ్మపేట రూరల్ ,మే 22 (ప్రభాతవార్త

ఖమ్మం ,వరంగల్,నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీబలపరిచిన ఎంఎల్సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) ను పట్టభద్రులంతా తమ ఓటుహక్కును వినియోగించుకొని అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించి శాసనమండలికి పంపించాల్సిన భాధ్యత ఉందని శాసనసభ్యులు జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. గండుగులపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. ముఖ్యఅతిథులుగా తీన్మార్ మల్లన్న , రామసహాయం రఘురామిరెడ్డి, పిడమర్తి రవి హాజరయ్యారు. నియోజకవర్గంలో మొత్తంగా 5.151 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని జారె తెలిపారు. అదే విధంగా 75 నుండి 80 శాతం ఓట్లను తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత






ఓటు వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని జారె హామీ ఇచ్చారు.

**" కాంగ్రెస్ ఎన్నికల నిరుద్యోగ మానిఫెస్టోని అమలు చేస్తా " మల్లన్న**

తనను శాసనమండలికి పంపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల మానిఫెస్టోలో నిరుద్యోగులకు ఏదైతే అవకాశాలు కల్పిస్తూ భరోసా కల్పించారో వాటిని తూచా తప్పకుండా అమలు జరిగేలా కృషిచేస్తానని మల్లన్న హామీ ఇచ్చారు. పట్టభద్రుల ఎన్నికలలో ఓటు వేయడమనే విషయాన్ని ఓటరుకు అవగాహన కల్పించాలన్నారు. అది లేక పోయిన సారి ఎన్నికలలో దాదాపుగా 20 వేల ఓట్లను రద్దు చేశారని అవి తన పేరుకు పడిన ఓట్లని గుర్తు చేశారు. అనాడు లక్షా అరవై వేల ఓట్లను తనకు ఇచ్చారని అదే విధంగా మళ్ళీ తనను ఆదరించాలని కోరారు. జౌట్ సోర్సింగ్ వర్కర్లను, ఎంప్లాయిస్‌ను తప్పకుండా అధుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## తీన్మార్ మల్లన్నకు రూ. 50 వేల ఆర్థిక వితరణ



దమ్మపేట రూరల్ ,మే 22 (ప్రభాతవార్త :

రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్రా ఈశ్వర్ లాల్ సమక్షంలో తీన్మార్ మల్లన్న ను కలిసి వినతి పత్రం అందించారు. మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ఖర్చుల నిమిత్తం తమ అసోసియేషన్ నుండి 50వేల రూపాయలను అందజేశారు. తమ సోసియేషన్ పూర్తి మద్దతు మల్లన్నకు ఉందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్రా ఈశ్వర్ లాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 146 డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న 1600 మంది గెస్ట్ లెక్చరర్ల ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలన కోరారు. ముఖ్యంగా ఆటో రెన్యువల్,12 నెలలకు కన్సాలిడేటడ్ పే ఇప్పించాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న వెంటనే స్పందించి ప్రభుత్వం దృష్టికి ఈ విషయన్ని తీసుకువెళ్ళి సత్వరమే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ భగ్య, రాజురెడ్డి మూసుకు,డాక్టర్ శ్రీనివాస్,పోతరాజు వెంకటేశ్వర్లు,నరేందర్,కె.వీరన్న,నగరి సురేందర్,రవి ప్రసాద్,అప్పారావు,తదితరులున్నారు.

# ఖమ్మం సత్తా మరోమారు నిరూపించాలి

## నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

ఖమ్మం,(ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఖమ్మం సత్తా ఏంటో మరో మారు నిరూపించాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ కోరారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మల్లన్న విషయాన్ని కాంక్షిస్తూ ఇండియా కూటమి పార్టీలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపి, బీఆర్ఎస్ ఒకటేనని ఇద్దరిలో ఎవరు గెలిచినా పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కావానీ గత పది ఏళ్లగా తిన్నావా అవమానాలు ఎదుర్కొవడం జరిగిందని పేపర్ లీకేజీలు, బోగస్ ఉద్యోగ నియమాకాలు బీఆర్ఎస్ పాలనలో చరిత్ర సృష్టించాయని గుర్తు చేశారు. పట్టభద్రులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలుచున్న తీన్మార్ మల్లన్నను అత్యధిక



మెజార్టీతో గెలిపిస్తే సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. మొట్ట మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ అభ్యర్థికి వేసి మల్లన్నను గెలిపించాలని కోరారు. అనంతరం ఆఫ్ పార్టీ తిరుమలరావు, సిపియం పార్టీ యర్రా శ్రీకాంత్, సిపిఐ నాయకులు తాటి వెంకటేశ్వర్లు, టిడిపి టిజేఎసి జల్లిపల్లి రవిలు మాట్లాడుతూ ఇండియా కూటమి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,పట్టభద్రులు ఎంతో విజ్ఞత కలవారని, వారికి ఎవరు ప్రతినిధిగా ఉంటే న్యాయం జరుగుతుందో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్తోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతుందన్నారు. ఏ అధికారం లేనప్పుడే ప్రజా సమస్యలపై పోరాడిన నికార్సైన వ్యక్తి మల్లన్న అని అధికారం ఉంటే ప్రజా సమస్యలపై ఎంత దూరం అయిన పోగల సమర్థ నాయకుడు అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా యువతకు అన్ని హామీలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటు రెండవ నెంబర్ దగ్గర 1 అని రాసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు మృతికి తుమ్మల సంతాపం



దమ్మపేట, మే 22 (ప్రభాతవార్త:

కొవ్వూరు మాజీ శాసనసభ్యులు కృష్ణబాబుకు మృతిపట్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన సంతాపాన్ని తెలియజేశారు. బుధవారం కృష్ణబాబు స్వగ్రామం దొమ్మేరు వెళ్ళిన తుమ్మల ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలతో పాటు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, టిడిపి సీనియర్ నాయకురాలు సన్నపనేని రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను కలిసిన వినోద్

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల కేకే ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ పట్టభద్రుల సన్నాహక సమావేశంకు హాజరయ్యేందుకు వచ్చిన ఖమ్మ, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భద్రాచలం పాతమార్కెట్ వర్తక సంఘం సభ్యుడు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిగినిడి వినోద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. మల్లన్న గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, పట్టభద్రులను ఐక్యం చేసుకుని ఉత్తేజం చేసి మల్లన్న గెలుపు దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.



## దమ్మపేటలో పర్సా 9వ వర్ధంతి

దమ్మపేట, మే 22 (ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో బుధవారం పర్సా సత్యనారాయణ 9వ వర్ధంతిని స్థానిక హమాలీ అడ్డా వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కార్మిక పక్షపాతిగా కార్మిక సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ధన్యజీవి పర్సా సత్యనారాయణ అని అన్నారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన జైలు జీవితం గడిపారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడిగా కార్మిక ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ,హరికృష్ణ,లక్ష్మనారాయణ,వెంకట్ పాల్గొన్నారు.

# కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి మల్లన్ననను గెలిపించండి: తెల్లం

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల కేకే ఫంక్షన్ హాల్ నందు భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ఎమ్మెల్సీ పట్టభద్రుల నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. 27వ తేదీన జరిగే పట్టభద్రులు ఎన్నికలలో మొదట ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. ఈనాటి నల్గొండ, ఖమ్మం, వరంగల్, జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటున్న తీన్మార్ మల్లన్నకు స్వాగతం తెలియజేస్తున్నామని అన్నారు. సీపీఐ,సీపీయం, టీడీపీ, టీజేస్, పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పార్టీలందరూ సమన్వయంతో పనిచేస్తూ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ పట్టభద్రు లను గుర్తించి వారు ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు, మిత్రపక్ష నాయకులు, ప్రజాప్రతి నిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసం

### -సంఘాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపణ
### -జిల్లా డిసిఓ జిల్లా అధికారి ప్రవీణ్ కుమార్‌కు వినతి
### -అవినీతి ఆరోపణలు.. అందులో నిజం లేదు .. చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి





**మోత్కూర్ ప్రభాతవార్త :**

మోత్కూరన సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి సహకార సంఘ చైర్మన్‌గా ఉండి సంఘాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని సంఘ మెజార్టీ సభ్యులు మంగళవారం సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లా డిసిఓ జిల్లా అధికారి ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కావడంతో అధికార కానంరగెస్ పార్టీ సింగిల్ విండో చైర్మన్ హస్తగతం చేసుకోవడానికి గత కొద్ది రోజులుగా తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తుంది. అందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు డైరెక్టర్లను, బీజేపీ పార్టీకి చెందిన ఒక డైరెక్టర్ కలిపి కాంగ్రెస్ నాలుగుతో కలిపి మొత్తం తొమ్మిది మంది డైరెక్టర్లతో చైర్మన్ దించడానికి మంగళవారం డిసిఓ జిల్లా అధికారికి కాపీని అందజేశారు. చైర్మన్‌పై పలు ఆరోపణలు చేస్తూ సంఘాన్ని దుర్వినియోగపరచారన పలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ అవిశ్వాసం పెడుతూ జిల్లా అధికారి వినతిపత్రం అందజేశారు. రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ సత్తగస్తం చేసుకుంది. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మన్, యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, కుమారుడు మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డిపై అవిశ్వాసం పెట్టి సింగిల్ విండోను కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తుంది. అందులో భాగంగానే అవిశ్వాసం పెట్టినట్లు పలు ఆరోపణలు చేశారని పలువురు అనుకుంటున్నారు.

## అవినీతి ఆరోపణలు నిజం లేదు

## -కంచర్ల అశోక్ రెడ్డి తీవ్ర ఖండన

మోత్కూర్ సహకార సంఘం బ్యాంకులో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగలేదని సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తనపై చేసిన ఆరోపనలు ఏ మాత్రం నిజం లేదని భవనం పేరా 50 లక్షలు డ్రా చేశారని, చేసిన ఆరోపణలో వాస్తవం లేదని, భవన నిర్మాణానికి రూ.65లక్షల అంచనాతో రూ.42,50,000 ఎంబి రికార్డ్ చేశారని, కేవలం రూ.39 లోలు మాత్రమే చెల్లించారని ఆయన వివరణ ఇచ్చారు. పెట్రోల్ బంకులో లీజుకు తీసుకున్న దానికి నెలకు రూ.10వేలు మాత్రమే అద్దె చెల్లిస్తున్నామని, రూ.20వేలు అనే మాట అవాస్తమని, చిరు వ్యాపారులకు సంఘ తీర్మానం మేరకే లోన్లు ఇచ్చామని, స్వార్థ ప్రయోజనాలు అందులో ఏమాత్రం లేవని ఆయన అన్నారు. రూ.7లక్షలను మార్క్ ఫెడ్‌కు చెల్లించామని చేసిన ఆరోపణ కూడా అవాస్తవమని, తన తండ్రి కంచర్ల రామకృష్ణారెడ్డి నిస్వార్థంగా మూడు పర్యాయాలు సింగిలన విండో చైర్మన్‌గా పనిచేశారని, ఏ ఒక్కరోజు సంఘాన్ని, సంఘ సభ్యులను గాని తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోలేదని ఆయన తెలిపారు. తన తండ్రి పనిచేసినప్పటి నుంచి రూ.60లక్షలు నష్టంలో ఉన్న సంఘాన్ని రూ.2కోట్ల వరకు లాభాలు వరకు నడిపించాయని ఆయన తెలిపారు. భూమి ఉన్న సంఘ సభ్యులకు కాకుండా భూమి లేని వారికి బి గ్రేడ్ కింద సభ్యత్వాలు ఇచ్చి ఉపాధి కల్పించడానికి చిరు వ్యాపారంలో ఇచ్చామని ఆయన వివరణ ఇచ్చారు. తమ జీవవితమంతా సభ్యుల కోసం సంఘాన్ని కాపాడడం కోసమే పనిచేశామని ఆయన అన్నారు. 21 బి చట్టం కింద పాలకవర్గ సమావేశాలకు మూడుసార్లు సమావేశానికి హాజరుకాని సభ్యులు బయ్యని చంద్రశేఖర్, ఆకుల వెంకటేశాయని సభ్యత్వం రద్దు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్లు పురుగుల మల్లయ్య, పద్మారెడ్డి, రాములు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికపై అప్రమత్తంగా ఉండాలి



**కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:**

శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నిక నిర్వహణ పట్ల యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి వరంగల్ - ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల ఏర్పాట్లపై వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ రోహిత్‌రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో పాటు ఉపఎన్నిక జరిగే 12 జిల్లాల కలెక్టర్లు, రెవిన్యూ అదనపు కలెక్టర్లు, ఏఈఆర్‌వోలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతు ఎమ్మెల్సీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంపై అవగాహనను కల్పించాలన్నారు. ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం సరఫరా చేసే వైలెట్ కలర్ స్కెచ్ పెన్, ఇండెలిబుల్ ఇంకును మాత్రమే వినియోగించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చూపుడు వేలికి ఇంక్‌మార్కును వేసినందున ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎడమచేతి మధ్యవేలికి మార్కును వేయాలని సూచించారు. ఎన్నికల్లో పోటి చేస్తున్న అభ్యర్థుల జాబితాను పోలింగ్ కేంద్రం ఆవరణలో ప్రదర్శించాలని, అలాగే ఎమ్మెల్సీ ఓటును ఎలా వేయాలో తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతు ఉప ఎన్నికకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జిల్లాలో 55పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రీ పంపిణికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. సిబ్బందికి అవసరమైన సదుపాయాలకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది ఓటుహక్కును వినియోగించుకోడానికి ఫెసిలిటేషన్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

## పంచాయతీ కార్మికుల జీతాలు చెల్లించాలి

### ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి

**పినపాక, మే 22, ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీలో పని చేసే కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీలను ఆయన బుధవారం సందర్శించి పంచాయతీల్లో పని చేసే కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్మికులు 2 నుంచి 5 నెలల వరకు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. కార్మికుల వేతనాలు రాక ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని అనానరు. తమ ఆరోగ్యాలు, ప్రాణాలు పణంగా పెట్టి చాలి చాలనీ వేతనాలతఓ పని చేస్తూ పల్లెలు శుభ్రంగా ఉంచుతూ ప్రజలు ఆరోగ్యాలు కాపాడుతున్నారని అన్నారు. ఇలాంటి కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. చాలి చాలనీ జీతాలతో పని చేస్తున్న వారికి నెలల తరబడి జీతాలు చెల్లించకపోతే వారి కుటుంబాలు ఎలా పోషించుకుంటారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వారికి పెడింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**కారేపలి, మే 22, ప్రభాతవార్త :**



వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ ఎలక్షన్స్ లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ ఉద్యమకారుడు జూపల్లి రాము అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ గత పదిఏళ్ళు కూడా ప్రతి పక్షంలో ఉండి, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ, నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న రాకేష్ రెడ్డి మండలిలో కూడా గ్రాడ్యుయేట్స్ సమస్యలపై పోరాటం చేస్తారని అన్నారు. అందుకే పట్టభద్రుల సమస్యలు తీరాలంటే రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నేతలచే ఆర్థిక సహాయం



**కారేపల్లి, మే 22,, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కారేపల్లి లో బాధత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెద్దమ్మ బాబు కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలను బియ్యాన్ని అదేవిధంగా భరత్ నగర్ కాలనీకి చెందిన తొగర రాజా కుటుంబానికి 5000 రూపాయల నగదు బియ్యాన్ని అందజేశారు ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా వాణిజ్య శాఖ ఉపాధ్యక్షుడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురేందర్ మణియర్ మండల ఎస్సీ సెల్ నాయకులు మేదరి టోనీ కారేపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలగని శ్రీను, మైనారిటీ సెల్ నాయకులు తాజుద్దీన్, కో ఆప్షన్ మెంబర్ హనీఫ్, జిల్లా మైనారిటీ నాయకులు ఎస్. కె షేరు, సీనియర్ నాయకులు ఏం డి యాకూబ్ అలీ, గడ్డ మీద రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



**కారేపల్లి, మే 22,, ప్రభాతవార్త :**

కారేపల్లి మాజీ ఉప సర్పంచ్ పెద్దమ్మ బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ఆయన దశదిన కర్మ కోసం సింగరేణి పదవ వార్డు మాజీ సభ్యులు, మైనారిటీ జిల్లా నాయకులు ఎస్కే గౌసుద్దీన్ బుధవారం పెద్దమ్మ బాబు కుటుంబ సభ్యులకు అర క్వింటా బియ్యం వితరణగా అందజేశారు కుటుంబ సభ్యులకు ప్రగఢ సానుభూతి తెలిపి, వారి కుటుంబానికి ఎల్ల వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డొంకెన రవీందర్, ఎండి కలియుల్లాఖాన్, ఎస్కే అబ్దుల్యాహిద్, తెలంగాణ ఉద్యమ నాయకుడు సోమందుల నాగరాజు, హమాలి సంఘం నాయకులు తురక రాంబాబు, జూపల్లి వెంకన్న, గోపి,రామారావు, విజయ్, కృష్ణ సద్దాం హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక " తీన్‌మార్ మల్లన్న"

## - అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించుకుందాం -అవినీతి,అక్రమాలను వెలికితీసే వ్యక్తి మల్లన్న





### పట్టభద్రుల సమావేశంలో ఎమ్మెల్యే డా.రాఘమయి

సత్తుపల్లి, మే 22, ప్రభాతవార్త:

అవినీతి అక్రమాలను వెలికితీసి నీతి,నిజాయితీగా ప్రశ్నించే గొంతుక తీన్‌మార్ మల్లన్న అని, అలాంటి వ్యక్తిని 27న జరిగే ఖమ్మం, నల్గొండ, వరంగల్ శాసన మండలి పట్ట భద్రుల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ విద్యావంతులైన పట్ట భద్రులను కోరారు. సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో నియోజకవర్గపరిధిలోని ఐదు మండలాలకు చెందిన పట్ట భద్రులు, విశ్రాంత ఉపాధ్యాయులతో బుధవారం సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి మాట్లాడుతూ ఒక జర్నలిస్టుగా 30 ఏళ్లుగా నిరుద్యోగులు, విద్యావంతులు, వ్యాపారస్తులు, రైతులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజల సమస్యల కోసం నీతి,నిజాయితీలతో పోరాడూతు వస్తున్న మల్లన్నకు ప్రతి సమస్యపై అవగాహన ఉందని, ఇలాంటి వ్యక్తిని చట్ట సభల్లోకి పంపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు. మన కోసం పోరాడి నింతరం మన మధ్యే ఉండే మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటి వేసి గెలిపించుకుందామని డా. రాఘమయి పట్టభద్రులను కోరారు. ఒక టీవీ చానల్‌ద్వారా అవినీతిని బటయపెట్టి గత టీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాడిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం మల్లన్న భాగస్వామ్యపాత్ర ఉందని ఈ సందర్భంగా దయానంద్ గుర్తు చేశారు. పట్ట భద్రులందరూ ప్రజల హక్కుల కోసం పోరాడే మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పట్టభద్రులైన ఓటర్లను కోరారు. గత ఎమ్మెల్సీ ఎన్నికలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి సెంటిమెంట్, అక్రమార్గంలో గెలిచి నేడు పధవీకాలం పూర్తి కాకుండా ఆ పధవికి రిజైన్ చేసి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిపి పట్టభద్రులను మోసం చేశాడని ఇలాంటి మోసాలు చేసే పార్టీకి హక్కు లేదని ఖమ్మం, నల్గొండ, వరంగల్ శాసన మండలి పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి తీన్‌మార్ మల్లన్న ఆరోపించారు.

తాను ప్రజల హక్కుల కోసం పోరాడుతుంటే నాపై అక్రమంగా కేసులు బనాయించి జైలులో పెట్టాడని, జైల్లో ఉన్నా తాను ప్రజల కోసం ఆలోచించేవాడినని అన్నారు. ఆనాడు నా కుటుంబాన్ని చిత్రహింసలకు గురి చేసి నా బిడ్డలను ఏడిపించావని నేడు నీ బిడ్డ సారా దందా చేసి నేడు జైలులో కాలం వెళ్ల దీస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా తీన్‌మార్ మల్లన్న గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ. 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానాలు చేసి ఉన్న కంపెనీలను ప్రైవేటుపరం చేసి ఉన్న ఉద్యోగాలను ఊడకొట్టారని రాష్ట్ర నూనె గింజల గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి ఆర్.రఘురామరెడ్డి బీజేపీ ప్రభుత్వంపై మండి పడ్డారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మవతి జ్యోతి, మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఇమ్మడి ప్రసాద్, ఐఎన్‌టియుసి కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ సెక్రటరీ నరకుళ్ల అప్పారావు, పసుమర్తి చందద్రావు, బండి గురునాథరావు, పైజుద్దీన్, సిపిఐ నాయకులు దండ నారాయణ, సిపిఎం నాయకులు ఎం. పాండురంగారావు, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, పట్ట భద్రులు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలి: సండ్ర

పెనుబల్లి, మే 22, ప్రభాతవార్త

పట్టభద్రుల ఎన్నికల్లో బ్లాక్ మెయిల్ ప్రక్కన పెట్టి బ్రిలియంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలోని వియం. బంజర్‌లో భూక్య పంతులి నివాసంలో బుధవారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల విజ్ఞతతో ఓటు వేయాలని, ఎవరి ఒత్తిడికి తలొగ్గకుండా స్వచ్ఛందంగా ఓటు వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, చదువుకున్న వ్యక్తులుగా బ్లాక్‌మెయిల్‌ను పక్కన పెట్టి విద్యావంతులైన తెలంగాణ ముద్దు బిడ్డ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన బ్రిలియంట్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని అఖండ మెజార్టితో గెలిపించాలని కోరారు. ఈ నెల 24వ తేదీన ఉదయం గం. 9.00లకు సత్తుపల్లి సిద్దారం రోడ్డులో గల ఫంక్షన్ హాల్



నందు మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్‌లు సమావేశంలో పాల్గొంటారని, కావున ప్రతి గ్రామంలో గ్రాడ్యుయేట్లను కలిసి ఓట్లు అభ్యర్థించాలని, సత్తుపల్లి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి భుక్యా ప్రసాద్, నాయకులు లక్కినేని వినీల్, చెక్కిలాల లక్ష్మణరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు మందడపు అశోక్‌కుమార్, తేజావత్ తావూ నాయక్, బెల్లంకొండ చలపతిరావు, కొత్తగుండ్ల అప్పారావు, కాక సీతారాములు, గువ్వల వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, దొడ్డపునేని రవి, నరుకుళ్ళ సత్యనారాయణ, ఎస్‌కె. గౌస్, ఇస్లావత్ రమ్మి, గంధం దుర్గయ్య, చెలికాని నీలాద్రిబాబు, ఆళ్ళ అప్పారావు, కొప్పుల రంగారావు, గోవిందరావు, కావిటి మారేశ్వరరావు, యలమద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది: సండ్ర

తల్లాడ, మే 22, ప్రభాతవార్త




ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. బుధవారం తల్లాడలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సండ్ర మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో గ్రాడ్యుయేట్లను కలుసుకుని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

### పట్టభద్రుల సమస్యలపై అండగా ఉండే వ్యక్తి తీన్మార్ మల్లన్న

తల్లాడ, మే 22, ప్రభాతవార్త



పట్టభద్రుల సమస్యలపై అండగా ఉండే వ్యక్తి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు రాయల రాము ఒక ప్రకటనలో కోరారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా శాసనమండలికి పంపించాలని కోరారు.

### జక్కంపూడిని పరామర్శించిన సత్యప్రసాద్



తల్లాడ, మే 22, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని రిటైర్డ్ వీఆర్ఓల సంఘం జిల్లా నేత, ఆయన బాల్యమిత్రుడు కొండపల్లి సత్య ప్రసాద్ రావుబుధవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో జక్కంపూడి కృష్ణమూర్తిని కొండపల్లి సత్య ప్రసాద్ రావు ఆయన సతీమణి లక్ష్మీభవానితో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాల్య స్మృతులను గుర్తు చేసుకోవడంతో పాటు రాయల శేషగిరిరావు మరణం పట్ల కూడా దిగ్భ్రాంతికి గురయ్యారు.

### బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది



తల్లాడ, మే 22, ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన ఇస్నేపల్లి ప్రసన్న కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయనకు బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం ఉండటంతో వారికి మంజూరైన రూ. 2 లక్షల చెక్కును బుధవారం నాయకులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి నివాసంలో సండ్ర చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్-I, గ్రూప్-2 అభ్యర్ధులకు నష్టపరిహారం చెల్లించండి....

**కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:**



గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో నష్టపోయిన గ్రూపు -1, గ్రూప్ - 2 అభ్యర్ధులకు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.1.60లక్షల నష్టపరిహారం చెల్లిస్తామని పీసీసీ అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని దానిని వెంటనే నిలబెట్టుకోవాలని పీవైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎన్వీ రాకేష్ బుధవారం డిమాండ్ చేశారు.గత 10సంవత్సరాల నుండి అభ్యర్థులు ఉద్యోగాలు రాక నిరుద్యోగ భృతి లేక దిక్కుతోచని పరిస్థితిలలో కాయ కష్టం చేస్తూ జీవిస్తున్నారని, పని చేద్దామన్న, పని దొరకక నానా అవస్థలు పడుతున్నారని, ఎంతో మంది యువతి యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు మరిన్ని జరిగే ప్రమాదమున్నదని అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా స్పందించి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, నిరుద్యోగ యువకులను న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**మోత్కూర్ ప్రభాతవార్త:**

నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన గెలుపు కొరకు బుధవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గం పర్యవేక్షకులు టి.రవితో కలిసి పట్టభద్రులు ఇంటింటికి తిరుగుతూ మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకి పట్టభద్ర ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు మందలు సురేష్, కారుపోతుల వెంకన్న, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గనగని నరసింహ, బయ్యని రాజు, గ్రంధాలయ కమిటీ చైర్మన్ కోమటి మచ్చగిరి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మున్సిపాలిటీ కన్వీనర్ శేఖరాచారి, యూత్ కాంగ్రెసన మండల నాయకులు సుంకిశాల అనిల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం నరేందర్ రెడ్డి, శ్రీను, నర్సింహ, హనీఫ్ పాల్గొన్నారు.

# అందుబాటులో జీలుగు విత్తనాలు

**మోత్కూర్ ప్రభాతవార్త:**

జీలుగు విత్తనములు రైతు సేవా సహకారసంఘం మోత్కూరులో అందుబాటులో ఉన్నవని ఏవో గోపి నాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసక్తి కలిగిన రైతులు వారి పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతులను తీసుకెళ్లగలరని, 30 కిలోల జీలగ విత్తనం సంచి ధర రూ.1116 అని పేర్కొన్నారు.

# విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి



**కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో ఏఈవో శ్రీ కన్య బుధవారం రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఎవరైనా తక్కువ రేటుకిస్తామని చెప్పిన నమ్మవద్దని, విత్తనాలు కొనేటప్పుడు ఖచ్చితంగా బిల్లు తీసుకోవాలను కోరారు.భూసార పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.నకిలీ ఎరువులు కొనుగోలు చేసి నష్టపోవద్దన్నారు.ఈ సమావేశంలో రైతులు నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు పెద్ద బుచ్చయ్య, పుచ్చకాయల ఉపేందర్, పోట్ల రామయ్య, నల్లమోతు చిన్న కోటయ్య, నల్లమోతు బసవయ్య, అచ్చయ్య, నల్లమోతు వెంకట నరసయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు,ఏపూరి రామలింగయ్య, కొంగర వెంకటేశ్వర్లు, నల్లపాటి భద్రయ్య, నల్లపాటి వెంకటేశ్వర్లు, సామినేని వెంకటేశ్వర్లు, సామినేని రామ లింగయ్య, నల్లమోతు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బోడేపూడి ఆర్దిక సాయం



**కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం గోవింద్రాల బంజర గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఉప్పరి నాగభూషి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్‌రావు బుధవారం పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చారు.దశదినకర్మకు ఆర్దిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నాగభూషి పేదరికంలో ఉన్న విలువలకు కట్టుబడి జీవించాడని అన్నారు.ఆయన కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని ఆ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, ఆడేపు బిక్షపతి, కృష్ణారావు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# బసవయ్య మృతి తీరని లోటు

**కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన పొద్దుటూరి బసవయ్య (38) బుధవారం మృతి చెందారు. అనారోగంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందారు.మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె కలరు. బసవయ్య మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రాజకీయ పక్షాల నేతలు, ప్రజా ప్రతినిధులు తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.బసవయ్య మృతి తీరని లోటని, సేవలు మరువలేనివని అన్నారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

# అందుబాటులో పచ్చిరొట్ట పంటల విత్తనాలు

**కామేపల్లి, మే 22 ప్రభాతవార్త :**



కామేపల్లి,కొండాయిగూడెం సొసైటీ పరిధిలో పచ్చి రొట్ట పంటలు జీలుగు, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కామేపల్లి మండల

వ్యవసాయ అధికారి బి.తారా దేవి బుధవారం తెలిపారు.అందుబాటులో ఉన్న పచ్చిరొట్ట పంటల విత్తనాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు.కామేపల్లి లో జనుము 60 క్వింటాలు, జీలుగు 250 క్వింటాలు, కొండాయిగూడెంలో జనము 40 క్వింటాలు,జీలుగు 100 క్వింటాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.జనుము 40 కేజీల బ్యాగు రూ.1448 జీలుగు 30 కేజీల బ్యాగు రూ.1116 అన్నారు.

# వెంకట్ రెడ్డి సేవలు మరువలేనివి



**కామేపల్లి, మే 22 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రామ్

రెడ్డి వెంకట్ రెడ్డి 80వ,జయంతి కార్యక్రమంను బుధవారం ఘనంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారీ కేకు కట్ చేశారు. లంబాడి తండాల్లో గుడిసెల్లో, వారితో మమేకమై ఆప్యాయతతో ఉండి లంబాడి వెంకన్న గా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో ప్రతి పేదవాడికి పక్కా గృహాలు మంజూరు చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దారని, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు, పార్టీలకతీతంగా అదే విధంగా కృషి చేశారని అన్నారు. .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి తోపాటు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హనుమంతరావు, ఎస్‌కె ఫత్తే మహమ్మద్, మలోతు సరిరామ్ నాయక్, చల్ల మల్లయ్య, దారావత్ అనురాధ, దేవుళ్ళ రామకృష్ణ,బానోతు నరసింహ నాయక్, అజ్మీర రాందాస్ నాయక్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, భూక్య సీతారాములు, అజ్మీర లక్ష్మణ్ నాయక్,బానోతు బాబు నాయక్, చామంతుల విశ్వనాథం, సొసైటీ డైరెక్టర్ భూక్య జైత్‌రామ్, నల్లమోతు వెంకట నరసయ్య, అంబడి పూడి సత్యనారాయణ, ఎరుకల రమేష్, కమటం వెంకటేశ్వర్లు, మేకల మల్లికార్జున్, భూక్య బాలు నాయక్, వంకాయలపాటి సత్యనారాయణ, బండి లక్ష్మీ నర్స్, పల్లె ఉపేందర్ రావు, జలగం శ్రీను, ఐతన బోయిన విఠలరావు, మాలోత్ భావు సింగ్, చల్లా హరి, చల్ల నాగేంద్రబాబు, సురభి వీరన్న,బోమ్మగాని పిచ్చయ్య, పాల్గొన్నా రు.

# మద్దులపల్లి చెక్ డ్యామ్‌లలో పూడిక తీత పనులు

## భూగర్భ జలాల పెంపుదలకు అడవులలో కందకాలు -అన్నదాతలకు ప్రయోజనకరంగా పంట కాల్వలు

**కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం మద్దులపల్లి పంచాయితీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 4 చెక్ డ్యాంలలో పూడికతీత పనులు చురుకుగా సాగుతున్నాయి.భూగర్భజలాల పెంపుదల కొరకు చెక్ డ్యాంలలో, అడవులలో కందకాలు తీస్తున్నారు.వ్యవసాయ సాగుకు రైతులకు ప్రయోజనకరంగా పంట కాల్వలను కూడా





కూలీలు ఏర్పాటు చేస్తున్నారు.ఆయా పనులలో సుమారు 406మంది కూలీలు పాల్గొంటున్నారు.చేసిన పని ఆధారంగా కొలతలు ప్రకారం వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు ఎ తా నా ల న ం చెల్లిస్తున్నారు. కూలీలు శ్రమించి రోజుకి రూ.272 తగ్గకుండా వేతనం పొందుతున్నారు. ఆయా పనులను ఏపీడీ వెంకటపతి రాజు, ఎంపీడీవో జి.రవీందర్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పడిగ ముత్తిలింగం, మేట్ కోట రాంబాబులు బాధ్యతయుతంగా సమర్ధవంతంగా పనిచేస్తూ నిబంధనల మేరకు అడిగిన ప్రతి కూలీకి పని కల్పిస్తూ ఉపాధి కల్పించి ఆదుకుంటున్నారు.పని ప్రదేశంలోనే వారికి అవసరమైన త్రాగునీరు,



వైద్యం,ఎండ నుండి రక్షణకు టెంట్లు, ఓఆర్ఎస్ వంటి సదుపాయాలను కల్పిస్తున్నారు.దీంతో పనుల్లో పాల్గొనేందుకు కూలీలు సైతం ఆసక్తిని కనపరుస్తున్నారు.పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధి అవకాశాలు పెంపొందిచుకొని ఆర్దికంగా స్వయం సమృద్ధిని సాధించి పేదరికం నిర్మూలించి వలసలను తరిమేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తిలింగం కోరారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులు నెలాఖరులోగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



ఖమ్మం ప్రభాతవార్త:

ధరణి పెండింగ్ దరఖాస్తులు నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కూసుమంచి తహశీల్దార్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ చేశారు. మండలానికి సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ స్లాట్‌ల గురించి తహశీల్దార్‌ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని, ప్రతి దరఖాస్తు పరిష్కార దిశగా చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. కూసుమంచి మండలంలో టిఎం 33, మ్యుటేషన్ తదితర అన్ని రకాల దరఖాస్తులను కలుపుకొని ధరణిలో 380 దరఖాస్తులు, 15 రిజిస్ట్రేషన్ స్లాట్‌లు పెండింగ్‌లో ఉన్నట్లు ఆయన అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అతి ముఖ్యంగా భావించి నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కూసుమంచిలోని పిఏసీఎస్ కల్లూరిగూడెం సందర్శించి, ధాన్యం కొనుగోలు గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ రైతులతో మాట్లాడారు. దాదాపు అందరు సన్నాలే పండించినట్లు, సన్నాలకు మంచి ధర వచ్చినట్లు రైతులు కలెక్టర్‌కు తెలిపారు. లైసెన్స్ ట్రేడర్లు, మిల్లర్లు క్వింటాలుకి రూ.2600 నుంచి రూ.2400 కొనుగోలు చేశారని రైతులు సంతోషంగా తెలిపారు. ధాన్య అమ్మకం విషయమై తమకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని రైతులు అన్నారు. ఎరువుల విషమమై రైతులను అడగా, పెరిక సింగారంలో ఎరువుల పాయింట్ ఉన్నట్లు రైతులు తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, కూసుమంచి తహశీల్దార్ సురేష్‌కుమార్, అధికారులు ఉన్నారు.

# పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ ప్రియాంక ఆల



కొత్తగూడెం కలెక్టరేట్, మే22 – ప్రభాతవార్త:

శాసనమండలి ఉప ఎన్నిక విధులు నిర్వహిస్తున్న ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ఐడీఓసీ కార్యాలయంలోని రూమ్ నంబరు ఎఫ్7లో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో సిబ్బంది ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల సమయంలో అభ్యర్థులు పోస్టల్ ఓటును వినియోగించుకోవచ్చన్నారు. ఈనెల 24వతేదీలోగా అర్హులైనవారు తప్పక ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు.

# రాష్ట్ర పంచాయతీ స్పెషల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

రఘునాథపాలెం, మే 22, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఆదేశాల మేరకు బుధవారం ఆ శాఖ హైద్రాబాద్ కార్యాలయంలో పనిచేస్తున్న స్పెషల్ కమీషనర్ శేషుకుమార్ బుధవారం గ్రామాల బాట పట్టారు. ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం కోటపాడు, కోయచలక గ్రామపంచాయితీల్లో ఆకస్మీకంగా తనిఖీలు సందర్శనలు పరిశీలనలు నిర్వహించారు. తొలుత కోయచలక గ్రామాన్ని సందర్శించిన అనంతరం అక్కడ పల్లె ప్రకృతి వనం స్మశాన వాటిక సిగ్రేషన్ షెడ్, తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని పున: సమీక్షించారు. ఈ సందర్భంగా నర్సరీలను సందర్శించిన శేషుకుమార్ అక్కడ వాటి వినియోగం హరితహారం పనీతీరు, డంపింగ్ యార్డ్ తడిపోడి చెత్త వాటి వినియోగానికి సంబంధించిన షెడ్లు సైతం సందర్శించారు. అనంతరం కోటపాడు గ్రామ పంచాయితీల్లో కూడా విస్తృతంగా మధ్యాహ్నం వేళ మండుటెండలో ఆకస్మిక తనిఖీలు పరిశీలన చేసిన అనంతరం గ్రామీణ వాతావరణంలో నెలకొల్పిన స్మశాన వాటికలు, వారి తీరు తెన్నులను అమలు వివరాలను సైతం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పిసిఈవో వినోద్‌కుమార్, డిపివో హరికిషన్, డిఆర్‌డిప ఏపిడి శ్రీదేవి, ఎంపిడివో ఆశోక్‌కుమార్, ఏపివో పద్మనాయుడు, పంచాయితి కార్యదర్శులు స్మృతి, మున్వర్‌పాషా, డిఆర్‌డిఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష

- కొత్తగూడెంలో 6 కేంద్రాలు ఏర్పాటు
- హాజరుకానున్న 1755 మంది విద్యార్థులు
- నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి నో ఎంట్రీ
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం : జిల్లా పరీక్షల కో ఆర్డినేటర్ నాగముని నాయక్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 22 – ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలోని మూడు సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతో పాటుగా, వ్యవసాయ డిప్లమా, వెటర్నరీ డిప్లమా ప్రవేశం కోసం జరిగే పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష పాలీసెట్ 2024ను ఈ నెల 24వ తేదీ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, పరీక్షల కో ఆర్డినేటర్ నాగముని నాయక్ తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, ఇందుకోసం తగిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు హాజరవుతున్న ఈ పరీక్షకు కొత్తగూడెంలో 6 కేంద్రాల నుంచి 1755 మంది విద్యార్థులు హాజరుకాబోతున్నట్లు చెప్పారు. విద్యార్థులను పరీక్షా కేంద్రంలోనిక ఒక గంట ముందుగానే ఉదయం 10 గంటలకు అనుమతిస్తారని, విద్యార్థులు ఉదయం 10 గంటలకే పరీక్షా కేంద్రంలోకి చేరుకొని ఓఎంఆర్ షీట్‌లోని రెండు వైపులలోని వివరాలు పూర్తి చేసి సంతకం చేయాల్సి ఉంటుందన్నారరు. విద్యార్థులు తమ వెంట హెచ్‌బీ, 2బీ బ్లాక్ పెనిసల్, ఎరేసర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తప్పక తీసుకొని రావాలన్నారు. పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరగదని అన్నారు. హాల్ టికెట్ మీద ఫోటో ప్రింట్ స్పష్టంగా లేని వారు ఒక పాస్‌పోర్టు సైజ్ ఫోటో నుంచి ప్రూఫ్ (ఆధార్ కార్డు) తెచ్చుకోవాలని, పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని వివరాలు తెలిపారు. కొత్తగూడెం సింగరేణి మహిళా కాలేజీలో 500 మంది, సింగరేణి ఉన్నత పాఠశాలలో 200 మంది, రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 240 మంది, అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీలో 175 మంది, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 400 మంది, రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో 240 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు చెప్పారు.

# జూన్ పది కల్లా యూనీఫాం పంపిణీకి నిర్ణయం

- జిల్లాకు చేరిన 1,26,381 మీటర్ల యూనీఫాం క్లాత్
- పరిశీలించిన డీఈవో, డీఆర్‌డీవోలు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 22 – ప్రభాతవార్త:



సర్కార్ బడుల నిర్వహణలో మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఇప్పటికే ఏర్పాటు చేసింది. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల హాజరుశాతం పెంపుదల లాంటి అంశాలలో వీరిని కీలకం చేశారు. జూన్ 12వ తేదీ నాటికి అన్ని పాఠశాలల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు, ఉచిత యూనీఫాం పంపిణీ, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ లాంటి వాటిని విద్యార్థులందరికీ అందించేలా ప్రణాళికలను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ చేసే ఉచిత యూనీఫాంకు సంబంధించి జిల్లాలో మొత్తం 1299 పాఠశాలల్లో 63,399 మంది విద్యార్థులకు జూన్ 12వ తేదీ నాటికి కుట్టించిన యూనీఫాంలను ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు డీఈవో వెంకటేశ్వరచారీ తెలిపారు. టీఎస్ సీవో నుంచి జిల్లా కేంద్రానికి చేరుకున్న క్లాత్‌ను అన్ని మండల కేంద్రాలకు పంపించనున్నారు. యూనీఫామ్ క్లాత్ మండల కేంద్రాలకు చేరుకున్న వెంటనే కుట్టించేందుకు, డీఆర్‌డీఏ, మెప్మా వారి ద్వారా ఎంపిక చేయబడిన 250 స్వయం సహాయక సంఘాలకు పాఠశాలల వారీగా క్లాత్‌ను కట్ చేసి ఇవ్వనున్నారు. కలెక్టర్ యూనీఫాంకు సంబంధించిన ఈ మొత్తం కార్యక్రమాన్ని మండల స్థాయిలో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి నిర్ణీత సమయంలో టైలర్ల చేత కుట్టించి విద్యార్థులకు అందించేందుకు అన్ని మండలాలకు ప్రత్యేకంగా కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీల్లో ఎంపీడీవో, ఎంఈవో, మండల నోడల్ అధికారి, డీఆర్‌డీఏ నుంచి డీపీఎం, ఏపీఎంలు, మెప్మా నుంచి డీఎంసీ, టీఎంసీలు సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రం నుంచి జిల్లా కేంద్రానికి ఒక జత యూనీఫాం కోసం వచ్చిన 1,26,381 మీటర్ల క్లాత్‌ను మండల కేంద్రాలకు పంపించడం జరిగింది. జిల్లాలోని 23 మండలాల్లో డీఆర్‌డీఏ వారు, నాలుగు మున్సిపాలిటీల్లో మెప్మా వారు సంబంధిత యూనీఫామ్‌లను స్వయం సహాయక గ్రూపులతో కుట్టిస్తున్నారు.

# తునికాకు వ్యాపారులు, కాంట్రాక్టర్లతో సమావేశమైన ఎస్పీ

కొత్తగూడెం క్రైం, మే 22 – ప్రభాతవార్త:



తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన తునికాకు వ్యాపారులు, కాంట్రాక్టర్లతో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సమీక్షించారు. బుధవారం ఎస్పీ కార్యాలయం సమావేశ మందిరంలో మాట్లాడుతూ… నిషేదిత సీపీఐ మావోయిస్టుల వల్ల తునికాకు వ్యాపారస్తులకు ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకుఆన్నరు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తునికాకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని వారికి సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు సేకరణ గురించి తిరిగే వ్యాపారులు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నిషేదిత సీపీఐ మావోయిస్టుల గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పరోక్షంగానైనా, ప్రత్యక్షంగానైనా నిషేదిత సీపీఐ



మావోయిస్టు పార్టీ వారికి సహకారం అందించినట్లు తెలిసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఆదివాసీ ప్రజలకు నష్టం వాటిల్లకుండా వారి సంక్షేమం కోసం జిల్లా పోలీస్‌శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు.